# కరీంనగర్ వార్త

సోమవారం 19, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



16లో...



# విరమణలు వేలల్లో.. నియామకాలు పదుల్లో

**సింగరేణిలో నానాటికి తగ్గిపోతున్న కార్మికులు**

**1990 నుండి 2017 నాటికి సగానికి ఉద్యోగులు**

రామగిరి, ప్రభాతవార్త: దేశదేశాలకు వెలుగునిచ్చే సింగరేణి సంస్థలోని నల్లసూరీలు ప్రతి సంవత్సరానికి వేల సంఖ్యలో తగ్గిపోతున్నారు. సింగరేణి చరిత్ర లెక్కల ప్రకారం చూస్తే 1990లో లక్షా పదిహేను వేల మంది పర్మినెంట్ కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా 2017నాటి లెక్కల ప్రకారం 55 వేల మంది కార్మికులు ఉన్నట్లు, అయితే ప్రస్తుత సింగరేణి లెక్కల ప్రకారం చూస్తే సంస్థలో 43వేలపై మంది పర్మినెంట్ కార్మికుల మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో పలువురు కార్మిక నాయకులు, రాజకీయ విశ్లేషకుల్లోంచి రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థలో తగ్గిపోతున్న నల్లసూరీల ప్రభావంతో సంస్థ ప్రైయివేట్ వైపు పరుగులు పెడుతుందా.? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అదే విధంగా సంస్థలో రోజురోజుకు పెరుగుతున్న రాజకీయ జోక్యంతో సంస్థలో ఉన్న కార్మికుల హక్కులు కాపాడుకోలేకపోవడంతో పాటు కొత్త హక్కులను సాధించుకోలేక, ఉన్న హక్కులను కోల్పోతున్నామని ఆయా కార్మిక సంఘాల నాయకుల్లోంచి విశ్వసనీయంగా తెలుస్తుంది.



2 లో..

## వలస కుటుంబాల కన్నీళ్లు



ఖతార్‌లో వలస కార్మికులు మృత్యువాత | ఫిఫా క్రీడల గ్రౌండ్ నిర్మాణ పనులలో ఘటనలు

2010 నుండి ఫుట్‌బాల్ గ్రౌండ్ నిర్మాణ పనులు

12 ఏళ్లలో 100 మంది తెలంగాణ వలస కార్మికులు మృతి

కూలీల చెమట, కృషితో ఖతార్‌లో క్రీడా ప్రాంగణాలు నిర్మాణం

16 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఉన్న ఊరును, కన్న తల్లిదండ్రులను,కుటుంబాన్ని వదిలి నాలుగు పైసలు సంపాదించుకోవడానికి దేశం వెళ్లిన కార్మికులకు ఖతార్‌లో ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు నిర్వహణ కొరకై స్టేడియంలో పనిచేస్తున్న వలస కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాలకు నేటి వరకు డబ్బులు రాకపోవడంతో వారి వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ఖతార్‌లో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన వలస కార్మికుల కుటుంబాలతో ఆదివారం జిల్లా కేంద్రం జగిత్యాలలో శివసాయి ఫంక్షన్‌హాల్‌లో ఖతార్ ఫిఫా గల్ఫ్ అమరుల స్మారక సమావేశం నిర్వహించారు. ఖతార్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్, సిఎస్ఆర్ ఫౌండేషన్, గల్ఫ్ జెఏసి,ఖతార్ మృతుల కుటుంబాలు కలిసి ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఖతార్‌లో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన 13 మంది కార్మికులు, ఏడు నెలలు ఖతార్‌లో కోమాలో ఉండి ఇండియాకు తరలించిన తర్వాత కొద్దిరోజులకే చనిపోయిన ఒక కార్మికుని ఫోటో సేకరించి వారి ఫోటోలతో ఒక స్మారక బ్యానర్ ఏర్పాటు చేశారు.14 మంది ఖతార్ గల్ఫ్ అమరులకు పూలతో శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం, సమావేశంలో వారి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## భర్త చేతిలో భార్య దారుణ హత్య



ఆస్తి తగాదాలతో భార్యను హత్య చేసిన భర్త

మూడు సంవత్సరాల క్రితం కూమారుని హత్య చేసిన హంతకుడు

పెగడపల్లి - ప్రభాతవార్త : మండలంలోని దోమలకుంట గ్రామంలో భర్త నక్క రమేష్ చేతిలో భార్య గంగవ్వ (45) దారుణ హత్యకు గురైంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు మృతురాలి మధ్యన కుటుంబ, ఆస్తుల విషయంలో గొడవలు జరుగగా గత మూడు సంవత్సరాల క్రితం నిందితుడు రమేష్ తన కూమారుని హత్య చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. అప్పటి కేసు ప్రస్తుతం కోర్టు నందు పెండింగ్‌లో ఉన్నది. అప్పటి నుండి భార్యభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు.

2లో...

## పేదలకు మెరుగైన వైద్యం డాక్టర్లు అందించాలి

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,ప్రభాతవార్త: పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా డాక్టర్లు కృషి చేయాలని,రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని నెహ్రూచౌరస్తా సమీపంలో ఎంఎన్ఆర్ ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే కరీంనగర్ వైద్య రంగంలో ఎంతో ముందుకు వెళ్లిందన్నారు. గతంలో గుండె, కిడ్నీ, ఇతరాత్రా జబ్బులు వస్తే హైదరాబాద్‌కు వెళ్లి వైద్యం చేయించుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు.




16వ పేజీలో...

# విరమణలు వేలల్లో.. నియామకాలు పదుల్లో

మొదటి పేజీ తరువాయి...

అయితే రాబోయ్యే రోజుల్లో రోజురోజుకి ఆస్తమిస్తున్న నల్ల సూరీల ప్రభావంతో, పెరుగుతున్న రాజకీయ జోక్యంతో సంస్థలో మిగిలి ఉన్న నల్లసూరీల హక్కులు కాలగర్భంలో కలిసిపోవడం జరుగుతుందని, అదే విధంగా అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా పేరొంది దేశదేశాలకు వెలుగుల నిచ్చే సింగరేణి సంస్థ ప్రైయివేట్ పరం ఖాయమని వీశ్వసనీయంగా తెలుస్తుంది.

**దిగిపోయే కార్మికులు వేళల్లో నియమాకాలు పదుల్లో:** సింగరేణిలోని ఎంతో మంది కార్మికులను మెడికల్ బోర్డుకు పిలిచిన నేపథ్యంలో యాభైం శాతం మంది కార్మికులు ఆన్‌ఫిట్ అవుతున్నారు. ఈ క్రమంలో ఉద్యోగంలో కొందరు వారుసులు చేరడం ఇష్టం లేకా తదితర కారణాలతో వారసత్వం జాబ్ ఒదులుకొని వారి వచ్చే మొత్తంను తీసుకుంటున్నారు. మిగిలిన యాభై శాతం మంది రెండు మూడెళ్లలో పదవీవిరమణలు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ వ్యాప్తంగా 3వేలపై మంది కార్మికులు పదవీవిరమణ చేసినట్లు ప్రాథమికంగా తెలిసింది. ఈ క్రమంలో నూతనంగా వారసత్వంతో వచ్చే కార్మికుల సంఖ్య అతి తక్కువగానే నమోదైతుంది. అంతే కాదు సంస్థలో నూతన నియమాకాలు పదుల సంఖ్యలో మాత్రమే చేపట్టడం అదే విధంగా నియామకాలు పూర్తి అవుతాయ్యో లేదో.? ఏ కోర్టు మెట్లను ఏ నిరుద్యోగి ఎక్కుతాడో తెలియని పరిస్థితి దరఖాస్తుదారుల్లో నెలకొంటోంది. దీంతో వేలల్లో దిగిపోయ్యే కార్మికుల సంఖ్య ఉంటుంటే నియామకాల ద్వారా వచ్చే కార్మికుల సంఖ్య పదుల్లో మాత్రమే ఉంటుంది.

**పాతుకుపోతున్న అధికారులతో మనుగడ ప్రశ్నార్థకం?:** సంస్థ వచ్చే భావితారాల వారుసులకు ఉపాధిని పెంచే విధంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధిని పెంచే విధంగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. కానీ దీనికి విరుద్ధంగా కొందరు రామగుండం రీజియన్‌లో ఏళ్ళుగా పాతుకుపోయిన అధికారుల స్వలాభంతో కొనసాగుతున్న టేండర్లో ఉన్న కార్మికులను తగ్గించుతున్నారని, ఈ నెపం పై స్థాయి అధికారులపై నేట్టి పాతుకుపోతున్న అధికారుల నిర్ణయంతో కాంట్రాక్టు కార్మికుల కడుపు కొడుతున్నారని కార్మికుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. ఈ గుసగుసలకు నిదర్శనంగా ఇటీవలే ఆర్జీ3 ఏరియాలోని జీయం కార్యలయంలో పని చేసే పలువురు కాంట్రాక్టు కార్మికులను కుందించారని పలువురు కార్మికుల్లోంచి వెలువడుతున్నాయి. అదే విధంగా సంస్థలో రాజకీయ జోక్యం అరికట్టాలంటే సంస్థలో ఏళ్ళుగా ఒకే చోట ఉంటున్న అధికారులకు ఏర్పడిన రాజకీయ నాయకుల పరిచయాలు, పలుకుబడులకు కొంత ఉపశమనం దొరకడంతో పాటు, కొత్తగా వచ్చే అధికారులపై కొత్త బాధ్యత ఉంటుంది. కొత్త ప్రయాణం వైపు పాలన వెళ్తంది. అందుకే సంస్థ వ్యాప్తంగా ఏళ్ళుగా ఒకే చోట ఉన్న అధికారులను గుర్తించి వారిని వేరే చోటుకి బదిలీ చేయాలని కార్మికుల్లోంచి కార్మిక సంఘాల నాయకుల్లోంచి డిమాండ్ వినిపిస్తోంది. అప్పుడు నూతనంగా వచ్చే అధికారులతో పాలనలో మార్పులు కలుగుతాయని, ఏర్పడిన రాజకీయ, పలుకుబడులకు అడ్డుకట్ట పడుతోందని. దీంతో కొత్త అధికారి కొత్త పథకాలకు శ్రీకారం చుడుతూ కార్మిక సంక్షేమంకు పాటుపడుతారని, లేదంటే సంస్థ మనుగడకు ప్రశ్నార్థాం కానున్నదని కార్మికుల్లోంచి కార్మిక నాయకుల్లోంచి వినిపింస్తోంది.

**పెరుకుపోతున్న అవినీతి అరికట్టడంలో విఫలం?:** నల్ల బంగారు నేలగా విరాజిల్లుతున్న సింగరేణి నెలలో అనేకంగా అవినీతి పేరుకుపోతుందని, అదే విధంగా అరికట్టడంలో యజమాన్యం విఫలమైతుందని వివిధ కార్మిక సంఘాల నాయకులు బహిరంగ సమావేశాల్లో ఆరోపించడం జరుగుతుంది. అయితే వారి ఆరోపణలకు నిదర్శనంగా సింగరేణి వ్యాప్తంగా అనేకంగా అవినీతులు, కుంభకోణాలు ఉన్నాయి. అందులో మట్టుకు కొన్ని చూస్తే ప్రసుత్తం కార్మికులు ఆస్తమిస్తున్న క్రమంలో దీనిని ఆసరాగా చేసుకుంటున్న పలువురు అధికారులు ఉత్పత్తిలో భాగంగా కొత్తగా భారీ యంత్రాల





కొనుగోళ్లలో పేరుతో, అదే విధంగా యంత్రాల్లో విడి వస్తువుల కొనుగోలు పేరుతో సంస్థలోని కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని తెలుస్తుంది. అదే విధంగా విడి యంత్రాల బ్రాండెడ్ వస్తువుల తయారీ కంపెనీ వస్తువులు కాకుండా కమీషన్ల కక్కుర్తితో వివిధ లోకల్ కంపెనీలతో చేతులు కలిపి సంస్థ ఆస్తులను కొల్లగొడుతున్నారని కార్మిక సంఘాల నాయకుల్లోంచి విశ్వనీయంగా తెలుస్తోంది. అదే విధంగా ఓబి కంపెనీల్లో నిర్ధేశించిన మట్టి తవ్వకాల్లో, సంస్థతో కార్మికులు రక్తంను చెమట వలే చిందించి ఉత్పత్తి చేసిన బొగ్గు లారీల పక్కదారి కుంభకోణాలు, ఇసుక తరలింపులు, శ్రీరాంపూర్‌లో 3వందలపై కోట్ల డిజిల్ కుంభకోణం, కోయాగూడెం ఓసిపిలో డిజీల్ కుంభకోణం, బొగ్గు కుంభకోణం, ఆఫ్‌లోడింగ్ కంపెనీల్లో రక్షణ కల్పన విషయంలో లొపాయికారి ఇప్పందం, బొగ్గు అక్రమ రవాణ వివిధ ఆరోపణలు, ఇసుక వాడకంలో, స్క్రాబ్ప్ దొంగతనాలు, (కొత్త విడివస్తువుల దొంగతనాలు) నాసిరకం మిషన్ల కొనుగోలు కమీషన్ల కొరకు తప్పుడు లెక్కలతో దుబారా ఖర్చులు, స్క్రాబ్ప్ దొంగల వద్ద నెలవారి మాముల్లు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకంగా సంస్థలో కుంభకోణాలు అవినీతి పెరుగుతుంది. ఇవి ఆయా కార్మిక సంఘాల నాయకులు ఆరోపించే వాటికి నిదర్శనంగా పలు సందర్బాల్లో సింగరేణిలో జరిగిన సమావేశాల్లో లేవనెత్తుతున్నారు. కానీ వీటిపై పూర్తి స్థాయిలో విచారణలు పూర్తిగా దోషులపై చర్యలు తీసుకోవడం లేదని. దీంతో సింగరేణి రోజురోజుకి అవినీతి పేరుకుపోతుందని దీంతో రాబోయ్యే రోజుల్లో సంస్థ మనుగడ ప్రశ్నర్థకరంగా మారనున్నదని తెలుస్తోంది.

**అక్రమాలపై సిబిఐతో విచారణలు చేపట్టాలి..రియాజ్ అహ్మద్ హెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు:** సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలిచిన అనంతరం సింగరేణిలో కొందరు నీతిపరులు (అధికారులు) ఇబ్బందులు పడుతున్నారు. మరి కొందరు అవినీతిపరులు (అధికారులు) రాజ్యమేలుతుందని హెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ అన్నారు. దీంతో సంస్థలో రాజకీయా జోక్యంతో అవినీతి పెరుగుతోంది. పెరుగుతున్న అవినీతిని అరికట్టడంలో సంస్థ విఫలమైతోంది. స్వయం ప్రతినిధిగా విజిలెన్స్ పని చేసినప్పుడు నిక్కసిగా పని చేసింది. ప్రస్తుతం విజిలెన్స్ విభాగంలో సింగరేణి అధికారే విజిలెన్స్ అధికారిగా ఉండటం వల్ల జరిగిన అక్రమాల్లో పూర్తి స్థాయిలో నిప్పులాంటి నిజాలు బయటకు రావడం లేదు. వచ్చిన చర్యలు తీసుకోవడంలో పై స్థాయి అధికారుల ఒత్తిడితో చర్యలు తీసుకోవడంలో విఫలమైతున్నారు. విజిలెన్స్ అధికారులు సంస్థ ఆదేశాలతో మాత్రమే పని చేస్తున్నారు. అందుకే సంస్థలో అక్రమాలు, కుంభకోణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సంస్థలో ఇప్పటి వరకు జరిగిన అక్రమాలు కుంభకోణాలు స్టీల్, బొగ్గు, సింమెట్, ఇసుక, బొగ్గు అమ్మకాల్లో, ఓబి తొలగింపుల్లో, తదితర వాటిలో జరిగిన వాటిపై సంస్థలోని విజిలెన్స్ అధికారులతో కాకుండా ప్రత్యేకంగా సిబిఐతో విచారించాలి. అదే విధంగా ఎస్‌ఆర్‌పిలో జరిగిన డిజిల్ కుభంకోణంలో సంస్థలోని పెద్ద అధికారుల తలలు ఉన్నాయని, ఆ తలలను తప్పించడంకు తూతూ మత్రంగా విచారించి కింది స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడంకు పునుకుంటున్నారని తెలుస్తోంది.



వేంటనే ఈ ఎస్‌ఆర్‌పిలో జరిగిన డిజిల్ కుభంకోణంపై సిబిఐతో విచారించి పెద్దతలాల పాత్రను వెలుగులోకి తీసుకుచ్చి అక్రమాలకు పాల్పాడిన వారిపై మారోసారి ఇంకొకరు అక్రమాలకు ఎవ్వరు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. కుంభకోణాలకు పాల్పడటం అంటే భయం కలిగే విధంగా అవినితీకి పాల్పడ్డా వారిపై చర్యలుండాలి రియాజ్ అహ్మద్ హెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు.

# భర్త చేతిలో భార్య దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి...



భూములు విషయంలో భార్య భర్తల మద్య గొడవలు జరుగుచున్నవి. భూ సమస్య పరిష్కారం కావాలంటే తన భార్య గంగవ్వ, కూతురు స్నేహను చంపాలని భర్త నక్క రమేష్ నిర్ణయించుకున్నాడు. ఆదివారం మృతురాలు గంగవ్వ తన కూతురు స్నేహ, కూళిలతో తన పొలంలో వరి నాటు వేస్తున్నదని తెలుసుకొని మధ్యాహ్నా సమయంలో నిందింతుడు రమేష్, ఆతని తండ్రి రాయమల్లు పొలము వద్దకు వెళ్లగా నిందితుడు పొలములోకి వెళ్లి వ్యవసాయ కూళీలను వెళ్లి పోవాలని లేక పోతే చంపుతానని బెదిరించడంతో వారు వెళ్లిపోయినారు. నిందితుడు రమేష్ తన భార్య మృతురాలు గంగవ్వతో ఈ భూమి నాదే మీరెందుకు నారు వేస్తున్నారని గొడవ పడగా, నిందితుని తండ్రి రాయమల్లు వాళ్లను చంపేయి ఆనగా నిందితుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో గంగవ్వ కడుపులో వెనుక భాగంగా పొడవగా మృతురాలి కూతురు స్నేహ ఆడ్డుకొబోగ స్నేహను కూడ చంపే ప్రయత్నం చేయగా స్నేహ తప్పించుకొని పారిపోయినది. కత్తి పొట్ల వలన మృతురాలికి తీవ్ర రక్తగాయాలతో క్రింద పడి ఆక్కడిక్కడే మరణించింది. నిందితుడు రమేష్, హత్యకు సహకరించిన నిందితుడి తండ్రి రాయమల్లు అక్కడి నుండి పారిపోయారు. మృతురాలి కూతురు పలుమారు స్నేహ ఫిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు సిఐ రమణమూర్తి, ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు.

# బాలాజీ హాస్పిటల్‌లో పసికందు మృతి

## డాక్టర్ నిర్లక్ష్యమే అంటూ బంధువుల ఆరోపణ

## తన తప్పేమి లేదంటున్న డాక్టర్

**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల బాలాజీ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన పసికందు మృతిచెందిన చెందిన సంఘటన ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన హర్షమల్ల తేజ డెలివరి కోసం పట్టణంలోని బాలాజీ హాస్పిటల్‌కు శనివారం సాయంత్రం వచ్చింది. ఆదివారం ఉదయం డాక్టర్ పుర్ణిమ డాక్టర్ డెలివరి చేయడంతో పాప ప్రసవించింది. పుట్టిన వెంటనే పాపను పిల్లల డాక్టర్ వద్దకు తీసుకు పోవాలని డాక్టర్ పూర్ణిమ సలహా ఇవ్వడంతో గర్భిని భర్త రాజ్‌కుమార్, బంధువులు పాపను పిల్లల వైద్యాధికారి వద్దకు తీసుకుపోగా పరిశీలించిన డాక్టర్ పాప చనిపోయిందని తెలుపడంతో తిరిగి పాపను తీసుకొని ఆసుపత్రికి వచ్చి పాప మృతికి డాక్టరే కారణమంటూ బంధువులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో డాక్టర్‌పై ఫిర్యాదు చేసేందుకు బంధువులు స్థానిక పోలీస్టేషన్‌కు వెళ్లినట్లు తెలిసింది. ఇట్టి విషయమై పోలీసులను వివరణ కోరగా బయట పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుంటామని పోయారని పోలీసులు తెలిపారు.

**డాక్టర్ వివరణ...:** పసిపాప మృతిపై డాక్టర్ పూర్ణిమను వివరను కోరగా పుటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన తేజను పరీక్ష చేశామని ఆదివారం ఉదయం డెలివరి చేయగా పాప ఆరోగ్యంగా ఉందని పాపను పిల్లల వైద్యులకు చూపించాలని బంధువుల చేతిలో పెట్టామని తెలిపారు. మూడు గంటల తర్వాత వచ్చి పాప చనిపోయిందంటూ తమపై ఆరోపణ చేస్తున్నారని పాప మృతిపై తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. పాప డెలివరి పుట్టిన అనంతరం పాప కదలికలు, బంధువులకు అప్పగించిన దృశ్యాలన్ని తమ వద్ద రుజువులు ఉన్నాయని కావాలని తమపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు.



# ఫ్రెండ్లీ కోర్టును పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్, హై కోర్టు న్యాయమూర్తి నవీన్‌రావ్, నోబుల్ అవార్డు గ్రహిత కైలాష్ సత్యర్థి పర్యటన జిల్లా కోర్టులో ఘన స్వాగతం పలికిన జిల్లా జడ్జి, న్యాయవాదులు వరంగల్ కోర్టు ఆవరణంలో ఆధునీకరించిన పోక్సో కోర్ట్స్ సందర్శన ఫ్రెనండ్లీ కోర్టును పరిశీలించిన హైకోర్టు చీఫన జస్టిస్ హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, వినయ్‌భాస్కర్, హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు, వరంగల్ కలెక్టర్ డా.గోపి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెండవ దశ అమాట్ నిర్వహణ

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి కృషి చేసిన గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ లోని వావిలాలపల్లి అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం అమాట్ ద్వితీయ దశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బాల్యదశ నుండే గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక అభిమానాన్ని పెంచుకొని,అందులో అద్భు తాలు సృష్టించారని



కొనియాడారు. శ్రీనివాస రామానుజన్ మార్గదర్శకాలు నేటికి పలుదే శాలలో అమలులో ఉన్నాయనీ అన్నారు. నిర్వహించామని పేర్కొన్నారు.మొదటి దశకు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించిందని 12,423 మంది విద్యార్థులు హాజరయ్యారని, అందులో 1267 మంది విద్యార్థులు ఎంపిక కాగా రెండవ దశను పోటీలను నిర్వ హించడం జరిగిందనీ చెప్పారు. వీరందరికి ఈ నెల 22వ తేదీన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని వెల్లడించారు.పరీక్ష విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర ^మంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్స్, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అమరగొండ తిరుపతి నిర్మించిన ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌ను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే హంగులతో ఫంక్షన్‌హాల్‌ను నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్‌చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిదులు, అయ్యప్ప భక్తులు, పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గంగాధర ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జడ్పీటీసీ పుల్కం అనురాదనర్సయ్య అన్నారు. ఈ మేరకు మండలంలోని రంగారావుపల్లిలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోపాల్గొని 10116 రూపాయల విరాళాన్ని అందజేసి మాట్లాడారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ భక్తుల అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తున్నారని అన్నారు. సర్పంచ్ పాశం స్వప్నకుమార్ ఆద్వర్యంలో పోచమ్మగుడి నిర్మాణం అద్భుతంగా నిర్మించారని అన్నారు. గ్రామస్థుల సహాకారంతో ఆలయాన్ని నిర్మించినందుకు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో అధ్యక్షులు దూలం బాలాగౌడ్, వైస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలతో వ్యక్తి ఆత్మహత్య

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాసారం గ్రామానికి చెందిన వ్యక్తి కుటుంబ తగాదాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్సై తెలిపారు. పోలీసులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం కాసారంకు చెందిన శ్రీరామ్ పర్శరాం (55) వ్యక్తి కుటుంబ తగాదాలతో ఆదివారం తెల్లవారుజామున గ్రామ శివారులో ఉన్న అతని పోలం వద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఆత్మహత్యకు కుటుంబ తగాదాలే కారణమని మృతుని భార్య శ్రీరామ్ ప్రేమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయన ముందస్తు చర్యలు చెపట్టారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, నాయకులు నలుమాచు రామకృష్ణ, గుంట రవి, తోడేటి డెవిడ్, వెల్మనాగిరెడ్డి, బండారి స్వామి, బందారపు అజయ్‌కుమార్, మో ాాషుని మల్లేశం, కొత్తూరి నరేష్, కొత్తూరి మహేష్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## పిసిపి తరగతుల పర్యవేక్షణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోలోని ఎక్సలెంట్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పిసిపి తరగతులను పర్యవేక్షించారు. ఈ మేరకు రాష్ట్ర కో ఆర్డినేటర్ పటేల్ గోదావరి, జిల్లా కో ఆర్డినేటర్ సల్వాజి నాగేశ్వర్‌రావు సందర్శించి పిసిపి తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు శాతంపై వారు సంతృప్తి చెందారు. కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతులను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో పాఠశాల కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్, స్టడి సెంటర్ కో ఆర్డినేటర్ భక్తు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు గోవులకొండఅనిల్, వెంకటరమణ, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గడ్డం శ్యాంకుమార్ గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్య క్షులుగా గడ్డం శ్యాంకుమార్ గౌడ్ నియమి తులయ్యారు. ఆదివారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్ రామ గుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా గడ్డం శ్యాంకుమార్ గౌడ్‌కు నియా మకపు ఉత్తర్వులను అందజేశారు. తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఈద శేషగిరి గౌడ్‌కు, జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్‌కు గడ్డం శ్యాంకుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా గడ్డం శ్యాంకుమార్ గౌడ్ నియామకం పట్ల గౌడ సంఘం నాయకులు గున్నాల శ్రీధర్ గౌడ్, కట్కూరి నరేష్ గౌడ్, సివిఆర్ కుమార్ గౌడ్, గోపగోని నవీన్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం మధు గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రవీణ్ గౌడ్, కమలాకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గౌడ హక్కుల కోసం, కులస్థుల అభ్యున్నతి, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గౌడ సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటానని ఈ సందర్భంగా గడ్డం శ్యాంకుమార్ గౌడ్ అన్నారు.

# నేరాలు-దారుణాలు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరభ్యాసాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతిఆలయంలో అక్షరబ్యాసాలు అమ్మవారి ఆశీస్సులతో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు వేద మంత్రోచ్చరణల మద్య అక్షర శ్రీకారానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ మేరకు జగిత్యాలకు చెందిన ప్రముఖ న్యాయవాధి వేముల వేణుగోపాల్ మాదవి దంపతులు వారి కుమార్తె అల్లుడు శ్రీనివాస్ సచి దంపతులు వారి పిల్లలకు అక్షరబ్యాసానికి శ్రీకారం చుట్టారు. వేద పండితులు చిన్నారులను దీవించి జ్ఞాన సరస్వతి మాత ఆశీర్వాదంతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్షరబ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాధళం సభ్యురాలు దండె రమ రవీందర్ దంపతులు పాల్గొన్నారు.

## పడిపూజలో పాల్గొన చైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఫంక్షన్ హాల్ నిర్వహకులు అమరగొండ తిరుపతి ఆద్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో అయ్యప్పను కొలవడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదుతో పాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న చోద్యం చూస్తున్న ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత ఐదు రోజులుగా హమాలీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని, హమాలీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ఎఐటియుసి జిల్లా కౌన్సెల్ సభ్యులు కందుకూరి రాజారత్నం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి సివిల్ సప్లై హమాలీ కార్మికులకు జనవరి 2022న పెంచిన జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎఐటియుసి డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినచో హమాలీ కార్మికులకు 10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా సంవత్సరానికి ఒక సారి బోనస్ ఇవ్వాలని, హమాలీ కార్మికులకు ఒక్కొక్క కరాఖ్మికునికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం దిగి వచ్చి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ఈ సమ్మెకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కూలిన వంతెనను వెంటనే నిర్మించాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్‌గా వ్యవహరిస్తున్న రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్‌లో కూలిపోయిన వంతెనను వెంటనే నిర్మించాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం 30వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ బస్తీలో డివిజన్ ఇన్‌ఛార్జి రేణికుంట్ల ప్రీతం ఆధ్వర్యంలో సిపిఐ బృందంతో కలిసి కూలి పోయిన వంతెనను నాయకులు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో డివిజన్‌లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రామగుండం నగర పాలక వర్గం కార్పొరేషన్ మేయర్‌గా ఉన్న డివిజన్‌లోనే అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మేయర్ అభివృద్ధికి ఇదే నిదర్శనమని ఆయన విమర్శించారు. 30వ డివిజన్‌లో వంతెన కూలిపోయి 20 రోజులు గడుస్తున్న పట్టించు కోపోవడం సిగ్గు చేటని ఆయన విమ ర్శించారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలన్న, సింగరేణి ఆసుపత్రికి వెళ్లాలన్న, నిత్యం వస్తువుల కోసం వెళ్లాలన్న అదే మార్గం కాబట్టి తక్షణమే వంతెనను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యా లయాన్ని 30వ డివిజన్ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కాపురి సూర్య, రాజు, దీపక్, మల్లయ్య, చంద్రయ్య తదితరులున్నారు.

కోరుట్ల వార్త

## ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డును అందుకున్న సర్పంచ్ కొండ వెంకటేష్

*కమాన్‌పూర్, ప్రభాతవార్త:*



కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామ సర్పంచ్ కొండ వెంకటేష్ ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 6వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బిఎస్ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. ఎంబిఎ పూర్తి చేసి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ రిజర్వేషన్ కలిసి రావడంతో సర్పంచ్‌గా పోటీ చేసి 26 సంవత్సరాలకే సర్పంచ్‌గా గెలుపొంది తనదైన శైలిలో సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరుస్తూ, పల్లె ప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, సిసి రోడ్స్, డ్రైన్స్ నిర్మాణం, హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు, పలు అభివృద్ధి పనులను చేయడంతోపాటు సేవా కార్యక్రమాలు, రక్త దానం, కోవిడ్ 19 సమయంలో చేసిన సేవా కార్యక్రమాలతో ఈ అవార్డును ఆయనకు అందించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలోని 31 జిల్లాల నుంచి సుమారు 200 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరు అయ్యారు. అవార్డు అందజేసిన వారితోపాటుగా బిఎస్ఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతం, కమిటీ సభ్యుడు డాక్టర్ ఎం.విజయలత, తదితరులు కార్యక్రమాలు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ రూరల్ అభ్యర్థి ఆకుల దేవరాజు ప్రచారం

**- ప్రచారంలో పాల్గొన్న ఏనుగు మనోహర్‌రెడ్డి, గోస్కుల రవి**

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ రూరల్ బిఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆకుల దేవరాజు మండలంలో తన విస్తృత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఆదివారం నాడు మండలంలో పలు గ్రామాల్లో తిరుగుతూ సెస్ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. సెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆకుల దేవరాజుతో పాటు తెరాస సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు గోస్కుల రవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ శైలిమల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు లగిశెట్టి శ్రీనివాస చారిటబుల్ ట్రస్టులో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే సంతోషిమాత ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు కొత్త సంతోష్, బొద్దు శ్రీధర్, మైనార్టీ సెసెల్ మండల అధ్యక్షుడు ఎండీ రషీద్‌ఖాన్, రవీందర్‌రావు, నక్క రవి, అక్కెనపల్లి కృష్ణ భగవాన్, ఆరెపల్లి శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలే బిజెపి అభ్యర్థిని గెలిపిస్తాయి

**- వేములవాడ రూరల్ అభ్యర్థి జక్కుల తిరుపతి తరపున ప్రచారం చేసిన ఎంపిపి బండ మల్లేశం**

*వేములవాడ, ప్రభాతవార్త :*



ప్రభుత్వ వ్యతిరేక విధానాలే సెస్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని వేములవాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం వేములవాడ రూరల్ అభ్యర్థి జక్కుల తిరుపతి తరపున బొల్లారం, హన్మాజీపేట గ్రామాల్లో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. టిఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల సెస్ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతుకు ఆర్థిక చేయూత

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు అట్ల కనకయ్య అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోగా అదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## హీరో అశ్విన్‌ను కలిసిన వడ్లూరి గంగరాజు

*చొప్పదండి ప్రభాతవార్త:*



కరీంనగర్ నగరంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన రాజు గారి గది ఫేమ్ హీరో అశ్విన్‌బాబును జిల్లా మున్సి పల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డా. ఒంకార్, సాగర్, రమణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## 7,8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి నామాల ఉమ విస్తృత ప్రచారం

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్‌గా ఎన్నికల్లో పోటీ చేస్తున్న వేములవాడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నామాల ఉమా లక్ష్మీరాజం తిప్పాపూర్‌లోని 7,8 వార్డులలో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నామాల ఉమ మాట్లాడుతూ సెస్ డైరెక్టర్‌గా తనను గెలిపిస్తే విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సెస్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందని సెస్ డైరెక్టర్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే సెస్ వినియోగదారులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్ కందుల క్రాంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# గీత కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో 6.60 లక్షల నిధులతో నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్. అనంతరం ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్‌ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కుల సంఘ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,హరితహారం కార్యక్రమంలో భాగంగా



ఈత,తాటి,గిటీవీరక తాటి మొక్కలు నాటడం జరిగిందన్నారు.గీతా కార్మి కులకు పెన్షన్ ఇవ్వడం, ప్రమాదంలో గాయపడ్డ లేదా మర ణించిన వారికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియా పెంచడం జరిగిందన్నారు. నీరా పాలసీ,చెట్టుపన్ను రద్దు ద్వారా, వైన్స్‌లో రిజర్వేషన్ ద్వారా గౌడన్నలకు లబ్ధి చేకూ రుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల ము కుందం, పాక్స్ చైర్మన్ సందీప రావు, సర్పంచ్ మహేశ్వర రావు,ఎంపిటిసి పరశురామ్,గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి రాజన్న, మాజీ సర్పంచ్ సత్య నారాయ ణరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజి, యూత్ మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ శాఖ తిరుపతిరెడ్డి, మంచాల రాజు,శివ, సురేష్, మహేశ్వ రరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను కట్టడి చేసి, గీత కార్మిక ఉపాధికి భరోసానివ్వాలి

### కల్లెడ గీతా కార్మికుల సంఘం భవన ప్రారంభోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో గీతా కార్మికుల నూతన సంఘ భవన ప్రారంభోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా గీతా కార్మికులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఊరు రా బెల్ట్ షాపులతో గీతా కార్మికుల ఉపాధికి గండిపడు తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఊరురా మధ్యం అమ్మకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు.నిత్యం చెట్లు ఎక్కుతూ,రోజంతా కష్టపడినా గీతా కార్మికుల ఇళ్లు గడవని పరిస్థితి నెలకొందన్నారు.బెల్ట్ షాప్‌లో నియంత్రించి,గీతా కార్మికుల ఉపాధికి భరోసా నివ్వాలని డిమాండ్ చేశారు.గీతా కార్మికుల ఉపాధికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని జీవన్‌రెడ్డి అన్నారు.

## 23 మందికి ఉచిత కంటి శ్త్రస చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి,ఆపీ,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజవర్గానికి చెందిన నిరుపేదలు 23 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో డా.ధీరజ్,డా.వినయ్,సిఐ కృష్ణకుమార్,ఎమ్మార్వో అరిఫ్,వైస్ ఎంపిపి సురేంధర్,ఎంఐఎం ఇంచార్జీ యూసుఫ్ నదీమ్,కౌన్సిలర్ రజియుద్దిన్, ఎస్టీ సెల్ శ్రీరామ్ బిక్షపతి,యూత్ అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యాక్షులు గంగాధర్, షానవాజ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో అధికార పక్షం అడ్డదారులు

### - ఎంపీటీసీ గడ్డం రణధీర్‌రెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :

ఎన్నికల ముందు తప్పుడు వాగ్దానాలతో అధికార పార్టీ వారు అడ్డదారులు తొక్కుతున్నారని బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు అభివృద్ధి ఊసెత్తని అధికారపరక్షం సెస్ ఎన్నికల నేపథ్యంలో గుర్తులు కేటాయించగానే ఫించన్‌లు, ఇల్లులేని వారికి ఇల్లు కట్టిస్తాం, అన్ని కుల సంఘాల ప్రొసీడింగ్ ఇస్తాం అని మభ్యపెడుతున్నారని వీటిని ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికలు అనగానే ఖాళీ డబ్బాలో కొన్ని రాళ్లు పోసి ఊపితే ఎలా సప్పుడు వస్తదో అలా అధికార పార్టీ వాళ్ళు హడావుడి చేస్తున్నారని కావున సెస్ ఓటర్లు అయోమయానికి గురికాకుండా ఉండాలన్నారు.

## మానసలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్-2022

### జగిత్యాల పట్టణం, వివిధ మండలాల నుండి 1760 మంది హాజరు

### ప్రిన్సిపల్ రజితారావు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శ్రీ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని 2022 మ్యాథ్స్ టాలెంట్ హంట్ పరీక్ష విజయవంతంగా సాగిందని మండలాల నుంచి 1760 మంది విద్యార్థులు హాజరైనారని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపల్ రజితారావు అన్నారు.ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో డిసెంబర్ 22న శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ 2022 నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతి ఏటా నిర్వహిస్తున్న తరహాలోనే ఈ సారి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ఊహించని స్పందన వచ్చిందన్నారు.వివిధ మండలాల నుంచి పలు పాఠశాలల నుంచి నాల్గవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతికి చెందిన 1760 మంది విద్యార్థులు ఈ టెస్టులో పాల్గొన్నారని అన్నారు.విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు,వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ పరీక్ష ఫలితాలను డిసెంబర్ 22న వెల్లడించనున్నామని,ప్రతిభ కనబరచిన విద్యార్థుల్లో 60 మందికి 25 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందించనున్నామని ప్రిన్సిపల్ రజితారావు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికారావు,సుమన్‌రావు,తో పాటు పలువురు ఉన్నారు.

## దార్నం లక్ష్మీనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని తాడూరు గ్రామంలో సెస్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌లు మాట్లాడుతూ సిరిసిల్ల టౌన్ టు అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణను సెస్ డైరెక్టర్‌గా గెలిపించాలని గ్రామస్తులను కోరారు. లక్ష్మీనారాయణ అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తాడని తెలిపారు. ఈ సమావేశంలో పాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, నాయకులు నవీన్‌రావు, రంగు శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నవ్య జూనియర్ కాలేజి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కరస్పాండెంట్ నరేష్,ప్రిన్సిపల్ ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్‌వి అధ్యక్షులు యంఎ అరిఫ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

చందుర్తి, ప్రభాతవార్త :



అధికారంలో ఉన్న ప్రభుత్వాని చూసి అభివృద్ధి చేసే అభ్యర్థిని సెస్ ఎన్నికల్లో ఆదరించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నాల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. తన బ్రష్ గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చందుర్తి మండల కేంద్రంలోని యాదవ సంఘం సభ్యులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, మల్యాల సర్పంచ్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, ఏఎంసి డైరెక్టర్ నగరం శంకర్, టిఆర్ఎస్ నాయకులు ఈర్లపల్లి రాజు, శ్రీనివాస్, మొగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షున్ని కలిసిన ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు అయిన తర్వాత ఆది శ్రీనివాస్ రేవంత్‌రెడ్డిని కలవడం ఇదే మొదటిసారి. శాలువాతో పిసిసి అధ్యక్షుడిని సత్కరించి ఆది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాసేపు జిల్లాలో రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలోల ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆది శ్రీనివాస్‌కు పిసిసి అధ్యక్షుడు సూచించారు.



# మెటుపల్లి వార్త

## రేవంత్‌రెడ్డిపై సీనియర్ల తిరుగుబాటు తీరును ఖండించిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ల తిరుగుబాటు తీరును మల్లాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోతు శేఖర్ ఖండించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చావు బతుకుల మధ్య ఉన్న కా ంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డికి పిసిసి పగ్గాలు ఇవ్వడంతో కాంగ్రెస్ బలపడిందని ప్రతి కార్యకర్తకు ధైర్యం వచ్చిందని అలాగే ప్రజల్లో సుస్థిర స్థానం నెలబెట్టిన రేవంత్‌రెడ్డిపై సీనియర్ నాయకులు తిరుగుబాటు చేయడం కార్యకర్తలం జీర్ణించు కోలేక పోతున్నామని తెలిపారు. రేవంత్‌రెడ్డిని పక్క పార్టీ నుండి వచ్చారు అని అంటున్నారు.. మరీ ఏరోజైనా సీనియర్లు ఆధికార పార్టీపై పోరాటం చేశారా అని ప్రశ్నించారు. కెసిఆర్‌కు తొత్తు లుగా మారి కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేయాలని చూసు ్తన్నారా న్నార. పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డిని అధిష్టానం నిర్ణయించిందని అట్టి నిర్ణయానికి అందరూ



కట్టుబడి ఉండాలని, సిన యర్స్, జూని యర్స్ అని కాకుండా అందరం కలిసి కట్టుగా పని చేసి కా ంగ్రెస్‌కు విజయాన్ని కట్టబెడ దామని తెలిపారు. కాంగ్రెస్ జెండా మోస్తున్న కార్యకర్తలమైన మాకు సీనియర్ నాయకుల ప్రవ ర్తనతో చాలా ఇబ్బందిగా ఉందని ప్రతి సీనియర్ నాయకుడు రేవంత్‌రెడ్డికి సహకరించి కా ంగ్రెస్‌ను బలోపేతం చేయాలని కోరారు.

## మృతి చెందిన వానరాకి అంత్యక్రియలు చేసిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.



మృతి చెందిన వానరాకి అంత్య క్రియలు చేపట్టి తన మానవత్వాన్ని చాటుకున్నాడు సర్పంచ్. మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో వానరం ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న హనుమాన్ వీర భక్తుడైన సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ అక్కడికి చేరుకొని మృతి చెందిన వానరానికి భక్తి శ్రద్ధలతో, అంజన్న భజన కీర్తనలు, ఆట పాటలతో వార్డు సభ్యుడు బైరి రాజమ్మ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి అంత్యక్రియలు చేపట్టారు. మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించి సర్పంచ్ సమ్మయ్య యాదవ్‌ను, వార్డు సభ్యుడు బైరి రాజమ్మ రాజును, పంచాయతీ సిబ్బందిని గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వేంపల్లి గ్రామంలో పడాల మహేంధర్ అనే వ్యక్తి మృతి చెందగా మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో తక్షణ సాయం కింద రూ.పది వేలను వార్డు సభ్యుడు చందనగిరి తిరుపతి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్ల సరోజన, ఉపసర్పంచ్ రాజనర్స య్య, ఎంపిటిసి భూమి రాజేంధర్, కార్యదర్శి నరేష్‌లు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుల ఫ్లెక్సికి పాలాభిషేకం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుల చిత్రపటాల ఫ్లెక్సికి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసౌకర్యాల నడుమ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు

**- క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర రావడం జరిగిందన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, కార్యదర్శి సారంగపాణి, జాయింట్ సెక్రటరీ బాస నాగమణి, ఉపాధ్యక్షులు ఫైండ్ల సుదర్శన్, చిదిరాల శరత్, శివ, భద్రం, క్రీడాకారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఇంద్రసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదివారం టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా సుజిత్‌రావు మాట్లాడుతూ క్రీడలతో యువత స్నేహపూర్వక బంధాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. క్రీడల్లో యువత రాణించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి గంగాధర్, సోమిడి శివ, సుమంత్, ముద్దం ప్రశాంత్, అరుణ్, భారత్ రాజ్, అమ్ముల పవన్, ఇమ్ము, మహ్మద్ అడ్డు, అనిల్, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మామిడి రాజశేఖర్‌రెడ్డి, మోగిలి రాజేంధర్, బైండ్ల శ్రీకాంత్, ఎండి అన్వర్, తదితరుల పాల్గొన్నారు.

## క్రిస్మస్ సంబురాలను విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే గ్రాండ్ క్రిస్మస్ సంబురాలను విజయవంతం చేయాలని కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సామ్యూల్ నాయక్, బొద్దూరి సతీష్, ఆర్.గిద్యోన్‌లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ఈనెల 20న పట్టణ శివారులోని వై కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసే దుస్తులను పంపిణీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసే విందులో పాల్గొంటారాని, హైదరాబాద్ నుండి వచ్చే పాస్టర్ తిమోతి క్రైస్తవులకు క్రిస్మస్ సందేశాన్ని అందించనున్నారాని, నియోజకవర్గ క్రైస్తవులు ఇట్టి క్రిస్మస్ విజయవంతం చేయాలని కోరారు.

## మహిళల హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యం

**- ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక సంఘటనలతో పాటు హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 28, 29 ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం, కుల వర్గ జాతి సంఘంగా గుర్తింపు పొందిన ప్రగతిశీల మహిళా సంఘం అని, నిర్మాణ మహా సభలను జరుపుకోవడమన్నారు. ఆకాశంలో సగం, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు హక్కు కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, నిర్మల, సరళ, ఊకె పద్మ, నాగబోయిన నర్సక్క, జాడ ఐలమ్మ, రాములమ్మ, కల్పన, చిన్నం లక్ష్మి, పొన్నం రమ, బట్టు బిన్నమ్మ, భద్రక్క, కోటమ్మ, నాగవాణి, శారాద, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, కొమిరె ఉప్పలయ్య, రాచకొండ ఉపేందర్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, ఎస్‌కె, మీర, సువర్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మురళీకృష్ణ, శ్రీశైలం, బోనగిరి మధు, విజయ్, సంపత్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలో మోమిన్‌పూరలో బిలాల్ మజిద్ బౌండర్ వాల్ నిర్మాణం కొరకు రూ.నాలుగున్నర లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ మంజూరుకి కృషి చేసిన టిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ మహ్మద్ జావిద్, 22వ వార్డు కౌన్సిలర్ తనయుడు, 22వార్డు టిఆర్ఎస్ ఇంచార్జి జియాహుల్‌ఆక్‌కు ఆదివారం మసీద్ కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు హైమద్, మోకిం, జమీల్, రెహమాన్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఇల్లందుల రాజు నియమకం

**-నియమక పత్రాన్ని అందజేసిన జువ్వాడి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడగా ఇల్లందుల రాజుని, జగ్గాసాగర్ గ్రామాధ్యక్షుడిగా బండి ప్రశాంత్‌లను నియమిస్తూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు, కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో కలిసి నియమక పత్రాన్ని ఆదివారం అదజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నూతనంగా నియమకమైన మండల ఉపాధ్యక్షుడు రాజుకి, జగ్గాసాగర్ గ్రామాధ్యక్షుడు ప్రశాంత్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండలాధ్యక్షుడు కొంతం రాజం, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్, నాయకులు ఎండి ఉస్మాన్, పుప్పాల గంగాధర్, రాజరెడ్డి, టప్ప రాజేశ్వర్, బుల్లె మల్లయ్య, నల్ల భూమేష్, జైడి రవి, పిడుగు మోహన్‌రెడ్డి, ఆలెపు శంకర్, హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మట్టి ట్రాక్టర్లు

*రఘునాథపల్లి, డిసెంబరు18 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని బాణాజీపేట శివారులోగల విజయ్‌సింగ్ వ్యవసాయ క్షేత్రం నుంచి రఘునాథపల్లికి జేసీబీ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తుండగా స్థానికులు గమనించి డయల్ 100కు సమాచారం ఇచ్చారని, వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లగా రెండు ట్రాక్టర్లు దొరికాయని, జేసీబీతోపాటు మిగతా ట్రాక్టర్లు పరారయ్యాయని, విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అందరి సహకారంతో పార్టీని బలోపేతం చేస్తా

### - పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

పాలకుర్తి, ప్రభాతవార్త:

అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేస్తానని, గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు కార్యకర్తలందరినీ సుశిక్షితులైన సైనికులుగా తయారు చేసి టిఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కొంటామని జిల్లా అధ్యక్షులుగా నియమితులైన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. జిల్లా అధ్యక్షునిగా నియమితులైన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మొదటి సారి రామగుండం నియోజక వర్గానికి వచ్చిన సందర్భంగా ఆదివారం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బసంతనగర్ బస్టాండ్ వద్ద ఘన స్వాగతం పలికారు. గ్రామ గ్రామాల నుంచి కదిలిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా



బసంతనగర్ బస్టాండ్ వద్ద మక్కాన్ సింగ్‌కు స్వాగతం పలికి మక్కాన్‌సింగ్ నాయ కత్వం వర్ధిల్లాలంటూ నినా దించారు. పూలమాలలతో, శాలువాలతో మక్కాన్‌సింగ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తిరిగి జిల్లాలో పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని, కార్యకర్తలందర్ని కలుపుకు పోతూ పార్టీని మరింత బల పరుస్తానని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో ఈసాలతక్కళ్ళపల్లికి చెందిన సీనియర్ నాయకులు ముక్కెర శ్రీనివాస్, బసంతనగర్ మాజీ సర్పంచ్ పర్వవేని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్నం క్రిష్ణ పటేల్, వాసు, మేకల గంగమ్మ, మేకల అనిల్, పాత రవీందర్, తువ్వ సతీష్, గద్దల మహేందర్, వేల్పుల రాజ్‌కుమార్, పోతుల ప్రసాద్‌తోపాటు పలువురు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలతో సంతోషాన్ని పంచు కున్నారు.

## నేషనల్ లెవల్ బాక్సింగ్ పోటీలకు గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



హర్యానా రాష్ట్రంలో జనవరి 2023లో నిర్వహించే నేషనల్ లెవల్ బాక్సింగ్ పోటీలకు శాత వాహన యూనివర్సిటీ తరుపున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలోని బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న పిడుగు శ్రీకాంత్ రెండవ సారి ఎంపిక అయ్యాడు. గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాంత్ బాక్సింగ్ వెయిట్ కేటగిరి 75-81 కేజీలకు సెలెక్ట్ అయినందుకు శ్రీకాంత్‌ను అభినందిస్తూ నేషన ల్ లెవల్ ఛాంపియన్ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ శ్రీకాంత్‌ను అభినందించారు.

## కన్నుల పండుగలా బంజార క్రిస్మస్ వేడుకలు

### - దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 నుండి 25 వరకు క్రిస్మస్ వేడుకలను ఆయా చర్చిలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం మేరీమాత (ఏసుగుట్ట) చర్చి ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలో బంజార క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖాజీపేట ఫాతిమా పీఠాధిపతి ఉడుముల బాలు హాజరై బంజార క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దివ్యాంగులకు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రత్యేక నిధులను కేటాయించి నిరుపేదలైన భక్తులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పండుగ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా విచారణ గురువు ఫాదర్ సైమాన్, ఫాతిమా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, ఫాదర్లు సబాస్టిన్, ప్రకాష్, శ్రావణ్ కుమార్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

మరిపెడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధికి అధిక



ప్రాధాన్యనిస్తూ అందుకనుగుణంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన నివాస గృహంలో మాట్లాడుతూ 500 జనాభా కలిగిన గిరిజన తండాలు గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మండలంలోని చింతలగడ్డ తండ, కొట్యా తండ, మూలమర్రి తండ, స్టేజి తండ, వెంకటతండ, పాముబండతండ, డిఎస్ఆర్ జెండాల తండ, గిరిపురం, అజ్మీరా తండ, పీర్య తండ, యలమంచిలి తండ, లచ్చ తండ గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఒక్కొక్క గ్రామ పంచాయితీకి నిధులు 2 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఎంతో కృషి చేసిన రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాజు, రెడ్డి, నెహ్రూ, తేజానాయక్, పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నిఘా

### - ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### - డిఎస్పీ పంతాటి సదయ్య

మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

ప్రతి రోజు నెంబర్ ప్లేటు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నెంబర్ లేని వాహనాల మీద కొందరు నేరస్తులు తిరుగుతూ నేరాలు చేస్తూ తప్పించుకుంటున్నారని ఇలాంటి నేరాలను



అరికట్టడానికి ఈ నెలాఖరు దాకా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నెంబరు లేని వాహనాన్ని జప్తు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని నెంబరు ప్లేటు రాయించి వదిలిపెట్టాలన్నారు. ఇదంతా ఒకరిద్దరి బాధ్యత కాదని వాహనాల తనిఖీలో భాగంగా మాత్రమే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని, హోంగార్డు స్థాయి నుండి డిఎస్పీ స్థాయి వరకు అందరూ ప్రత్యేకంగా పాల్గొం టారని తెలిపారు. 2023 సంవత్స రంలో మహ బూబా బాద్ డివిజన్‌లో నెంబరు ప్లేటు లేని వాహనాలు ఉండ కూడద న్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించి తమ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లకుండా చూసుకోవాలన్నారు.




## ఆవిర్భావ వేడుకల సందర్భంగా వివిధ కార్యక్రమాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించ నున్న వేడుకల్లో వివిధ రకాల కార్యక్ర మాలను చేపట్టడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలలో భాగంగా 19వ తేదీన ఉత్తమ పర్యావరణ హిత గృహ నిర్వహణ ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపిక కోసం పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను నేడు ఉదయం 9గంటలలోగా జిఎం ఆఫీస్‌లో నమోదు చేసుకోవాలని, 21వ తేదీన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో సాయంత్రం 4గంటలకు మహిళలకు ఆటల పోటీలు, అదే రోజు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో ఆటల పోటీలకు, దీపాలంకరణ పోటీలకు హాజరు కావాలని, ప్రధాన వేడుకలలో భాగంగా 23న ఉదయం 9గంటలకు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో జెండా ఆవిష్కరణ ఉంటుందని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ముఖ్య అతిథులు ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 7గంటలకు ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ పర్యావరణ హిత గృహ నిర్వహణ, దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ సేవా సభ్యులు, స్వయం ఉపాధి పొందిన యువతీ, యువకులకు బహుమతులను అందించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## వాకింగ్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడం వల్ల శారీరక సామర్థ్యం, రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మో హన్ రెడ్డి అన్నారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ హాలులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ చేయడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని, మధుమేహం, గుండె జబ్బులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ దేవిరెడ్డి, సంఘ కార్యదర్శి సోమ గోవర్ధన్, కోశాధికారి సాధు మహిపాల్ రెడ్డి, నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి, పాలబిందెల మల్లయ్య, కారబోయిన శ్రీనివాస్, తండ సదానందం, దాసరి ప్రసాద్, మంగళంపల్లి కన్న, అశోక్, తెల్లబోయిన లక్ష్మయ్య, తప్పెట్ల వెంకన్న, నక్క నాగార్జున, శేఖర్, మార్కండేయులు, ఎర్రబెల్లి కుమార్, దామోదర శర్మ, బాలక్రిష్ణ, శ్యాంకుమార్, పాల్గొన్నారు.

## కనీస మద్దతుపై పార్లమెంటులో చట్టం తేవాలి

### - అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 20 నుండి 27 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో నిర్వహించే ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

# యాసంగి వరి పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి

**రుద్రంగి, ప్రభాతవార్త :** యాసంగి వరి పంటలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మానాల వ్యవసాయ విస్తరణాధికారి సూచించారు. యాసంగి వరి పంటలో కాండం తొలుచు పురుగు యాజమాన్యం పై ఆదివారం రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగి పురుగు యాసంగి వరి పంటలలో ఎక్కువగా ఆశిస్తుంది కావున రైతులు నారుమడి నుండే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాండం తొలిచే పురుగు నారుమడిలో ఆశిస్తే మొవ్వ ఎండి చనిపోతాయని, అకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే ఈనిని తర్వాత తెల్లక ఒకలు బయటకు వస్తాయని, ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు



తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ వుంటే ఈ పురుగు ఆశించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. నారు పీకే వారం రోజుల ముందు 2 గుంటల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను చల్లి ఆ మడిలోనే ఇంకేట్లు చూడాలి. ముదురు నారు నాటేటప్పుడు నారు కొనలను త్రుంచి నాట్లు వేయాలన్నారు. ట్రైకోగ్రామ గుడ్డు పరాన్న జీవులను నాటిన 25 రోజుల నుండి ఎకరాకు 4 కార్డుల చొప్పున 5 నుండి 10 రోజుల వ్యవధిలో వదలాలి. పిలకలు లేదా దుబ్బ చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 10 కిలోల చొప్పున లేదా ఎసిఫేట్ 75 ఎస్పి 1.5 గ్రాములు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో తప్పనిసరిగా క్లోరాంత్రనిలిప్రోల్ 0.4జి గుళికలను 4 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలను 8 కిలోలు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 18.5 ఎస్‌పి 0.3ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

# నిరుపేద యువతి పెళ్లికి దాతల సాయం



**తంగళపల్లి, ప్రభాతవార్త :** గత కొన్ని సంవత్సరాల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి దీనావస్థలో జీవనాన్ని గడుపుతున్న తంగళపల్లి మండలంలో గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన అన్న చెల్లెలు మూలిగే జ్యోతి, రాజులకు దాతలు తమకు తోచిన విధంగా సాయం అందిస్తున్నారు. తల్లిదండ్రులు చనిపోయినప్పటి నుండి అన్నీ తానై తానే అండగా ఉండి చెల్లెలు జ్యోతిని డిగ్రీ వరకు చదివించి ఇప్పుడు వివాహం జరిపిస్తున్నాడు. ఈ క్రమంలో అన్నా చెల్లెలి ఆర్థిక పరిస్థితి చూసి జ్యోతి పెళ్లికి మేము సైతం అండగా ఉంటామంటూ దాతలు మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు రామ్‌రెడ్డి 5000, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్ రూ.2500, పాపయ్యపల్లి సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య 2000, నూనె కిషన్ యాదవ్ 1116 రూపాయలు, మిరాల శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ లీడర్ రూ.1000, పర్శయ్య 1000 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా సాయం అందించిన దాతలకు రాజు, జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గా ప్రసాద్, సిరిసిల్ల ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, ఉపసర్పంచ్ సతీష్ తదితరులు ఉన్నారు.

# గడప, గడప తిరుగుతూ రామన్న ప్రచారం

**- బీరువా గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించిన చిక్కాల రామారావు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని భరత్‌నగర్, ఇంద్రనగర్, దేశాయిపల్లె, మల్లాపూర్ గ్రామాలలో సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావుతో పాటు బిఆర్ఎస్ నేతలు ఆదివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరిని చిక్కాల రామారావు ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటా తిరుగుతూ



బీరువా గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో సెస్ డైరెక్టర్‌గా గెలిపించాలని ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ పార్టీని, మంత్రి కేటిఆర్‌ను ఆదరించాలని పేర్కొన్నారు. అలాగే ఓటర్లు సైతం రామన్నకే మా ఓటు అంటూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచులు నాగరాజు, పరశురాములు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడగల రాజు, సామాజిక సేవా కార్యకర్త దుబ్బాక రమేష్, గుగ్గిల్ల ఆంజనేయులు, రెడ్డి పరశురాములు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజనసంద్రం...

**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో రాజన్న ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువ జాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారికి మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. క్యూలైన్ల ద్వారా దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. 30 వేల పైచిలుకు భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు.

# సెస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**- పెద్ద మనసుతో మండల ప్రజలు మరోసారి సెస్ డైరెక్టర్‌గా దీవించాలని చిక్కాల రామారావు విజ్ఞప్తి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన సెస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నరసింగరావు, టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ ప్రారంభించారు. సెస్ ఎన్నికల కార్యాలయ ప్రారంభానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరఫున మంత్రి కేటిఆర్ బలపరిచిన అభ్యర్థి చిక్కాల రామారావును భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బిఆర్ఎస్ రాష్ట్ర నేతలు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలని



సూచించారు. బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిన తర్వాత మొదటి ఎన్నిక కాబట్టి చిక్కాల రామారావును భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కానుక ఇద్దామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడప, గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు మాట్లాడుతూ బీరువా గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను, ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను కోరారు. పెద్ద మనసుతో ప్రతిఒక్కరూ మీ అన్నలాగా, తమ్ముడిలాగా, బంధువులాగా భావించి మండల ప్రజలు మరోసారి సెస్ డైరెక్టర్‌గా దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నరసింగరావు, టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానస రాజు, జడ్పీటీసీ భర్త పూర్మాని రామలింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సిరిసిల్ల టౌన్ టు అభ్యర్థి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెస్ అవినీతిపై పోరాటం చేస్తా

**- డైరెక్టర్ అభ్యర్థి కనకయ్య**



**చందుర్తి, ప్రభాతవార్త :** సెస్ అవినీతిపై పోరాటం చేస్తానని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్ అభ్యర్థి ఏనుగుల కనకయ్య అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ మోహినికుంట మల్లికార్జునస్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకుని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనను సెస్ వినియోగదారులు ఆదరించాలన్నారు. బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో విలాసాగర్ గ్రామ సర్పంచిగా బోయినపల్లి మండల సెస్ డైరెక్టర్‌గా ప్రజా జీవితంలో పనిచేసిన అనుభవం ఉన్నది కాబట్టి రైతులకు వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ మెడలు వంచి న్నికలు తీసుకువచ్చిన తనకు ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి సమస్యలను పరిష్కరించడం కష్టం ఏమి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష , మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు అంచ శ్రీహరిరెడ్డి, వేల్పుల దేవస్వామి, అసెంబ్లీ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ధర్మపురి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్‌రెడ్డి, ఏసుదాసు, కాసారపు శ్రీనివాస్, బొంత సురేందర్‌రావు, నీరటి ప్రసాద్, బొల్లు లింగయ్య, దారం చంద్రం, సంతపురి బాల్‌రెడ్డి, మ్యాకల పర్శరాం, ముద్దాల రాము, రవి, ఎదురుగట్ల అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ కలిగిన నాయకుడు రామన్న...

**- కమ్యూనిస్టు పార్టీ తరపున సంపూర్ణ మద్దతు సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల సెస్ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిక్కాల రామారావుకు ఆదివారం సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టెక్స్‌టైల్ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తిరిగి చిక్కాల రామారావు గెలుపు కోసం కమ్యూనిస్టు పార్టీ తరఫున కృషిచేస్తానని వెల్లడించారు. ప్రజాదరణ కలిగిన నాయకుడు రామన్న అని, రామన్న గుర్తు బీరువాపై ఓటు వేసి గెలిపించాలని మండల ప్రజలకు, కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. సెస్‌పై పట్టున్న నాయకుడు చిక్కాల రామారావు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, మహిళా సంఘం నాయకులు మంచికట్ల సరస్వతి, నక్క వనజ, సూరత్ పద్మ, లక్ష్మి, గంగ, రాజేశ్వరి, అనసూయ, చంద్రకళ, జమున, వెంకమ్మ, అనసూర్య, రాజమ్మ, సరస్వతి, శోభ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న అల్లాడి ప్రచారం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్లాడి రమేష్ ప్రచారాన్ని ఉధృతం చేశాడు. మండలంలో బండపల్లి, ఎన్గల్, సనుగుల, చందుర్తి తదితర గ్రామాల్లో ఆదివారం ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను సెస్ చైర్మన్‌గా, మండల డైరెక్టర్‌గా పనిచేసి విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషిచేశారని గుర్తు చేశారు. ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపిస్తుందని భారీ మెజారిటీతో తమ గెలుపు ఖాయమన్నారు. పనిచేసే వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. నిరంకుశ, నియంతృత్వానికి చరమగీతం పాడటానికి సరైన సమయమని, మీ ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలన్నారు. ప్రచార కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, చందుర్తి ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

## అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి త్వరగా పూర్తి అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 8వ వార్డులో గోత్రాల కాలనీలో గోత్రాల సంక్షేమ సంఘం భవనంలో బోర్ మోటర్ ప్రారంభించి,అనంతరం వార్డుని సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా వల్ల కొంత అభివృద్ధి



ఆలస్యం అయిందని,సంక్షేమ పథకాలు అమలులో ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు.గోత్రాల కాలనీ సిసిరోడ్డు టెండర్ పూర్తి అయిందని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.

**రాష్ట్రంలో విద్య,వైద్యానికి పెద్దపీట.....**

మన బడి-మన బస్తీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాలని, విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగుతాయని అన్నారు.కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం అన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా ప్రతి రోజు గుడ్డు,పౌష్టికాహారం అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4520 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.నరేష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు మల్లవ్వ తిరుమలయ్య, కుసరి అనిల్, మాజీ కౌన్సిలర్ భూమాగౌడ్,వార్డు అధ్యక్షులు గంగాధర్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శంకుస్థాపన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని వెంకట్రావుపేట దర్గా దగ్గర ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మైనార్టీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికై పెద్ద పీట వేయడం హర్షణీయమని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారాని తెలిపారు. ఈ కార యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి

## - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కల్యాణ లక్ష్మి ఓ వరం లాంటిదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూలపల్లి మండలంలోని 8 మంది లబ్ధిదారులకు 8,00,928 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా అధ్యక్షుడు అనంత రెడ్డి, ఎంపిపి రమాదేవి రాంగోపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి మొగురం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కాంతయ్య, తొంటి బుచ్చయ్య, ప్రసాద్, శేఖర్, లక్ష్మణ్, యాదగిరి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో గౌడ కులస్థులు ఆరాధ్య దైవం రేణుకా ఎల్లమ్మ తల్లీ గుడి నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే దాసరికి సాల్వాతో సన్మానించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీ రాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐ.రెడ్డి,వెంకట్‌రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కావేటి రాజు,సర్పంచ్ సామ మనమ్మ,శంకర్,ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి,నాయకులు మద్దెల నరసయ్య,బండారి ఐలయ్య, సాతూరి రాజేశం,గౌడ సంఘం నాయకులు,సభ్యులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తేజస్విని ఆశీర్వందించి చెంది కమ్మలు అందజేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో భరోస మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు నూతి శంకర్ కూతురు కర్ణ వేదన మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సందర్భంగా చిన్నారి తేజస్వినికి ప్రేమతో బంగారు చెవికమ్మలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి,పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్,గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్,ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్,ఆలయ ధర్మకర్త వెంకటస్వామి,నాయకులు బుద్దే పోషెట్టి,మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం,రాచర్ల కుమార్,రేగుల సదానందం,పడాల మల్లయ్య,గడ్డం శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త



కరీంనగర్‌లో ఆదివారం రోజున జరిగిన చిగురుమామిడి మండల ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి గార్ల కుమార్తె వివాహానికి హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులైన సంజనారెడ్డి, దామోదర్‌రెడ్డిలను ఆశీర్వదించి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులతో బాటు వివిధ గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టియుకు అభినందనలు తెలిపిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

75 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులకు సేవలందించిన ఎస్‌టియు నేడు వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆ సంఘానికి, సభ్యులకు పెద్దపల్లి ఎ మ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో ఆదివారం ఎస్‌టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా ఒక సంఘం మనుగడ సాగిస్తూ ఉపాధ్యాయుల మదిలో సుస్థిర స్థానం ఏర్పరుచుకుంది అంటే దానికి కారణం ఆ సంఘం ఉపాధ్యాయులకు అందించిన సేవలే



కారణం అయి ఉంటాయని, ఇలా అంకిత భావంతో ఉపాధ్యాయులకు, విద్యా రంగానికి తమ సేవలు అందిస్తున్న ఎస్‌టియు సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మమతా ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నడిపల్లి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు తోట రాజు, సహేందర్, రాష్ట్ర విద్యా సదస్సుల కమిటీ కన్వీనర్ మాధవాచారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మందల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, ఆనంద రావు, నల్ల రాజేందర్ రెడ్డి, శ్రావణ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, రిటైర్డు ఉపాధ్యాయులు గణపతి, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ జిల్లాల సంఘం నాయకులు, జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. నియోజక వర్గంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు



ఘన స్వాగతం పలికారు. మహిళా నాయకురాల్లు మంగలహారతులు ఇచ్చి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు జిల్లా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుత పాలక ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. జనరంజకమైన పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

## ఘనంగా శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్రను కార్యక్రమ నిర్వాహకులు శ్రీమహాశృంగదాస్ ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సాయంత్రం జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు శ్రీశ్రీ రామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ రథయాత్ర కార్యక్రమం సమాజంలో భగవంతునిపై భక్తిభావం పెరిగి సమాజంలో సత్ప్రవర్తన పెరగాలనే ఉద్దేశంతో ఇస్కాన్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో జరిగింది. ఈ రథయాత్ర కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హరేకృష్ణ మహామంత్రం సంకీర్తనలు



చేయుచు భక్తిభావంలో పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణమాచార్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వీహెచ్‌పీ కార్యవర్గ సభ్యులు బచ్చు బాలరాజు, బజాజ్‌తో పాటు పట్టణ ముఖ్యప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనాగులమ్మ దేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**

ప్రజలందరు భక్తిమార్గంలో నడిచినప్పుడే సమాజశాంతికి దోహద పడుతుందని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోగల నాగులమ్మ దేవాలయంలో శ్రీనాగులమ్మ దేవత విగ్రహం ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త సింగారం చంద్రాయ్య నిర్వహణలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో నాగులమ్మ విగ్రహం ఆలయంలో ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాగులమ్మ ఆలయ ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టాపనతో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ పేరం రాము, మండలపార్టీ అధ్యక్షులు రామోజీ, పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్, పూజారులు గౌతమ్‌సిద్ధాంతి, సోమేశ్వర శర్మ, మండల యూత్ అధ్యక్షులు సతీష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, ఎండి.షెన్న, డి.సోమయ్య, ధర్మేందర్, గురుమూర్తి, కుమార్ పాల్గొన్నారు.



## గుడిసెలు వేసుకున్న ప్రతీ నిరుపేదకు పట్టాలు ఇచ్చి ఇల్లుకట్టివ్వాలి..

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**

ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు నిలువ నీడకోసం చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని నిర్బంధంలో అణచాలని చూస్తే ఆగేది లేదని ఆదివారం భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ప్రజలకు పిలుపునిచ్చారు.



మండలంలోని నెల్లుట్ల , పటేల్‌గూడెం శివారులో జరుగుతున్న భూపోరాట సభకు సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేయిమంది పేదలు గత పన్నెండు రోజులుగా చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాటం న్యాయమైందేనని చెబుతున్న అధికారులు వారిని నిర్బంధంగా అణచివేయాలని చూస్తుండడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. పోరాటం చేస్తున్న పేదలు నేరస్తులు కాదని, గత సంవత్సర కాలంగా ఆ భూమిలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వివిధ రకాలుగా ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిదులను అనేక రూపాల్లో అడిగారని, విసుగు చెందిన ప్రజలు చివరకు ప్రత్యక్ష పోరాటంలోకి దిగారని అన్నారు. ఇదేమీ రాజ్యాంగ విరుద్ధమైనది కాదని, జీవించే హక్కులో భాగంగా ఉండడానికి ఇల్లు, జాగా కోరడం న్యాయమైందని అన్నారు. ఇలాంటి న్యాయమైన పోరాటాన్ని ఎంత అణచాలని చూస్తే అంత పైకి లేస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు హామీ నిలబెట్టుకోకపోవడం మూలంగానే ప్రజలు ఇలా రోడ్డు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, పోతుకనూరి ఉపేందర్, గడ్డం యాదగిరి, గుడిశాల రాములు తదితరులతోపాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీగార్డ్స్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవం

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా సమావేశం ఆదివారం సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు అనుబంధ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల సాంబయ్య, సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ థర్డ్‌పార్టీ ఏజెన్సీలను రద్దుచేసి మార్కెట్ కమిటీల ద్వారానే సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత 25సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తు సేవ చేస్తున్న సెక్యూరిటీ గార్డులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకేంద్రం గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు, జనగామ జిల్లా అధ్యక్షులుగా బొట్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్ (స్టేషన్‌ఘన్‌పూర్), కోశాధికారిగా సర్దార్ సత్యనారాయణ(కొడకండ్ల), ఉపాధ్యక్షులుగా సాదం కుమారస్వామి (జనగామ), లవిశెట్టి రమణ(కొడకండ్ల), సిహెచ్.ఎల్లమ్మ (జనగామ), సహాయ కార్యదర్శులుగా బి.రమేష్(పాలకుర్తి), బి.వెంకన్న(స్టేషన్‌ఘన్‌పూర్), కమిటీ సభ్యులుగా జి.కిషన్, జి.రవీందర్, నిరోష, బి.ప్రవీణ్, సమీనాబేగం, బి.కృష్ణ, బి.వేణు, లక్ష్మయ్య, నవీన్, 25మందితో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బచ్చన్నపేట, డిసెంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని పోచన్నపేట జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అందరు కూడా ఇరవై సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆనాటి చదువు నేర్పించిన గురువులనుఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలోనే నడిచి ప్రస్తుతం వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతు ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు నాగభూషణం, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, బాలకుమార్, సరస్వతి పాల్గొనగా విద్యార్థులు ఉమేష్, రవి, కరుణాకర్, భానుచందర్, జ్యోతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిటీహాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం వడిచర్ల గ్రామంలో నూతనంగా



నిర్మించనున్న కమిటీ హాల్ నిర్మాణంకోసం ఆదివారం ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్పీటీసీ గుడివంశీ ధర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లతుందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అలాగే మహిళా సంక్షేమంకోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్నహస్తం అందించిన కుందూరు

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**



కొడకండ్ల వచ్చే మార్గమధ్యంలో బయ్యన్నవాగు బ్రిడ్జి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు రాయపర్తి మండలం జగన్నాథపల్లి కొత్త తండాకు చెందిన భార్యభర్తలు గుగులోతు బూలి, బిక్య ద్విచక్రవాహనంపై నుంచి పడిపోవడంతో భార్యభర్తలకు తీవ్రగాయాలై బాధపడుతుండగా అటుగా వెళ్లు తున్న



ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి వారికి వైద్య చికిత్సకోసం హన్మకొండకు తరలించారు. ఇదే మూల మలుపు వద్ద ఇంతకు ముందుకూడా పలువురు ప్రమాదవశాత్తు పడి గాయాల పాలయ్యారని, ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయమని ఏఈతో మాట్లాడినట్లు తెలిపారు.

# కన్నుల పండుగలా బంజార క్రిస్మస్ వేడుకలు

### - దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

***మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 నుండి 25 వరకు క్రిస్మస్ వేడుకలను ఆయా చర్చిలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం మేరీమాత (ఏసుగుట్ట) చర్చి ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలో బంజార క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖాజీపేట ఫాతిమా పీఠాధిపతి ఉడుముల బాలలు హాజరై బంజార క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దివ్యాంగులకు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రత్యేక నిధులను కేటాయించి నిరుపేదలైన భక్తులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పండుగ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా విచారణ గురువు ఫాదర్ సైమాన్, ఫాతిమా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, ఫాదర్లు సబాస్టిన్, ప్రకాష్, శ్రావణ్ కుమార్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వాకింగ్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

***మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడం వల్ల శారీరక సామర్థ్యం, రోగనిరోధక శక్తి పెరుగడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ చేయడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని, మధుమేహం, గుండె జబ్బులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ దేవిరెడ్డి, సంఘ కార్యదర్శి సోమ గోవర్ధన్, కోశాధికారి సాధు మహిపాల్ రెడ్డి, నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి, పాలబిందెల మల్లయ్య, కారబోయిన శ్రీనివాస్, తండ సదానందం, దాసరి ప్రసాద్, మంగళంపల్లి కన్న, అశోక్, తెల్లబోయిన లక్ష్మయ్య, తప్పెట్ల వెంకన్న, నక్క నాగార్జున, శేఖర్, మార్కండేయులు, ఎర్రబెల్లి కుమార్, దామోదర శర్మ, బాలక్రిష్ణ, శ్యాంకుమార్, పాల్గొన్నారు.



# మహిళల హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యం

### - ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య

***మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక సంఘటనలతో పాటు హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 28, 29 ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం, కుల వర్గ జాతి వివక్షత కొరకు నిరంతరం పోరాడాలన్నారు. రాష్ట్రంలో బలమైన మహిళా సంఘంగా గుర్తింపు పొందిన ప్రగతిశీల మహిళా సంఘం అని, నిర్మాణ మహా సభలను జరుపుకోవడమన్నారు. ఆకాశంలో సగం, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు హక్కు కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, నిర్మల, సరళ, ఊకె పద్మ, నాగబోయిన నర్సక్క, జాడ ఐలమ్మ, రాములమ్మ, కల్పన, చిన్నం లక్ష్మి, పొన్నం రమ, బట్టు బిన్నమ్మ, భద్రక్క, కోటమ్మ, నాగవాణి, శారాద, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, కొమిరె ఉప్పలయ్య, రాచకొండ ఉపేందర్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, ఎస్కె, మీర, సువర్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మురళికృష్ణ, శ్రీశైలం, బోనగిరి మధు, విజయ్, సంపత్, బాలకృష్ణ, పాల్గొన్నారు.



# అసౌకర్యాల నడుమ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు

### - క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

***మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగంలో క్రీడా రంగానికి ప్రత్యేక విభాగం ఉంటుందని ఎంతోమందికి ఉద్యోగావకాశాలు కూడా రావడం జరిగిందన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, కార్యదర్శి సారంగపాణి, జాయింట్ సెక్రటరీ బాస నాగమణి, ఉపాధ్యక్షులు పైండ్ల సుదర్శన్, చిదిరాల శరత్, శివ, భద్రం, క్రీడాకారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కనీస మద్దతుపై పార్లమెంటులో చట్టం తేవాలి

### - అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న

***మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 20 నుండి 27 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో నిర్వహించే ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో కనీస మద్దతు ధర చట్టం తెచ్చి రైతాంగానికి పంట రుణ మాఫీని అమలు చేయాలని 60 సం॥లు దాటిన రైతులకు వృద్ధాప్య ఫించన్ 5 వేలు ఇవ్వాలన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానన్న ముఖ్యమంత్రి హామీని అమలు కాలేదని, వెంటనే పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు ముంజంపల్లి వీరన్న, నాయకులు కుమార్, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

***మరిపెడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తూ అందుకనుగుణంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన నివాస గృహంలో మాట్లాడుతూ 500 జనాభా కలిగిన గిరిజన తండాలు గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మండలంలోని చింతలగడ్డ తండ, కోట్యా తండ, మూలమర్రి తండ, స్టేజి



తండ, వెంకటతండ, పాముబండతండ, డిఎస్ఆర్ జెండాల తండ, గిరిపురం, అజ్మీరా తండ, పీర్య తండ, యలమంచిలి తండ, లచ్చ తండ గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఒక్కొక్క గ్రామ పంచాయితీకి నిధులు 2 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఎంతో కృషి చేసిన రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాజు, రెడ్డి, నెహ్రూ, తేజానాయక్, పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నిఘా

### - ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### - డిఎస్పీ పంతాటి సదయ్య

***మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:***

ప్రతి రోజు నెంబర్ ప్లేటు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నెంబర్ లేని వాహనాల మీద కొందరు నేరస్తులు తిరుగుతూ నేరాలు చేస్తూ తప్పించుకుంటున్నారని ఇలాంటి నేరాలను అరికట్టడానికి ఈ నెలాఖరు దాకా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నెంబరు లేని వాహనాన్ని జప్తు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని నెంబరు ప్లేటు రాయించి వదిలిపెట్టాలన్నారు. ఇదంతా ఒకరిద్దరి బాధ్యత కాదని వాహనాల తనిఖీలో భాగంగా మాత్రమే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని, హోంగార్డు స్థాయి నుండి డిఎస్పీ స్థాయి వరకు అందరూ ప్రత్యేకంగా పాల్గొం టారని తెలిపారు. 2023 సంవత్స రంలో మహ బూబా బాద్ డివిజన్‌లో నెంబరు ప్లేటు లేని వాహనాలు ఉండ కూడద న్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించి తమ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లకుండా చూసుకోవాలన్నారు.



# బాసర అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమీషనర్

ముధోల్, ప్రభాతవార్త :

బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి కుటుంబ సమేతంగా ఆదివారం రోజు దర్శించుకున్నారు. అంతకుముందు బాసరకు వచ్చిన ఎన్నికల కమీషనర్‌ను స్థానిక గెస్ట్‌హౌస్‌లో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఏఎస్పీ కిరణ్‌ఖారే, ఆర్డీవో రవికుమార్, డీపిఆర్ఓవో తిరుమల పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో తన మను మరాలు శ్రీతకి అక్షరాభ్యాసం తన పేరున కుంకు మార్చన చేయించారు. అనంతరం ఆలయ కమిటి ఆయనను శాలువతో సన్మానించింది. ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కపె, ఏఎస్పీ కిరణ్‌ఖారే తదితరులు ఉన్నారు.

**బాసర అమ్మవారిని దర్శించుకున్న శివసేనారెడ్డి....**

అలాగే బాసర సరస్వతి అమ్మవారిని కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త ముందుండి పనిచేయాలని కోరారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్‌రావు పటేల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇమ్రానుల్లా, ముధోల్ నియోజకవర్గ నాయకులు ఆలూర్ ప్రశాంత్, నకిడి నవీన్, నకిడి లక్ష్మణ్, సలీం, సాయినాథ్, రామ్‌నాథ్ నాయక్, అర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి

జైనూర్,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులను ప్రతీనెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషెంట్ కేర్, సెక్యూరిటి గార్డ్స్ కార్మికుల సమావేశం నిర్వహించారు. సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 60 ప్రకారంగా కార్మికులకు 1560 రూపాయలు ఇవ్వాలని, యూనిఫాం హ్యాండ్ గ్లోజ్, షూస్, ఉద్యోగ భద్రత ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రతీనెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటి ఎనుకున్నారు. కార్యదర్శిగా పి. శంకర్, ఉపాధ్యాక్షుడు పరమేశ్వర్, సహాయ కార్యదర్శి జి.కళావతి, కోశాధికారి డి. ప్రశాంత్, కమిటి సభ్యులుగా రాహోల్ మారుతి, రజనికాంత్, సందీప్,పద్మ, రంభ, దినేష్‌లను ఎన్నుకున్నారు.

## మోనోకార్ఫోస్ చెట్లను తొలగించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో డివైడర్ల మధ్య పెంచిన మోనోకార్పస్ చెట్లను తొలగించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ డిమాండ్ చేశారు. ఆదివారి జిల్లా కేంద్రంలో స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో హడావిడిగా అనేక ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే అని గుర్తు చేశారు. వారు నాటిన మొక్కల్లో కొన్ని మానవజాతికి హానీ కలిగే కలిగించేవిగా ఉన్నాయని ఆరోపించారు. అందులో ముఖ్యంగా మోనోకార్ప్స్ మొక్క మానవజాతికి అతి ప్రమాదకరమైందని పరిశోధనలు తేల్చి చెప్పారన్నారు.ఈ నేపథ్యంలో ఆ మొక్కలని వెంటనే తొలగించి ఆక్సిజన్ అందించే చెట్లని నాటి ఆసిఫాబాద్ ప్రజల ప్రణాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గెడం టీకానంద్, జిల్లా కమిటి సభ్యులు పురుషోత్తం, రాజేష్ పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనకు కృషి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రజలకు భరోసా కల్పించారు. ఆదివారం పట్టణంలోని సందీప్‌నగర్ గోండుగూడలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అన్ని విదాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసిఆర్ నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు ఉన్నారు.

## రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురికి చేరిక

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెంచికల్‌పేట్ మండలంలోని పోతెపల్లి గ్రామ సర్పంచ్ దాసరి చంద్రమౌళితో పాటు పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే కనబడుతుంది కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, గ్రామస్థులకు కొండంత ఆశ చూపిస్తూ ఆటలతో మభ్యపెడుతున్నారే తప్పా ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేసి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.

## ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో అయ్యప్ప పడిపూజ

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు, జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి,జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు రుక్మిణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకి సేవలో అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అంటు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కోనేరు ఫణి సతీమణి జ్యోతి దంపతులు, అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కౌటాల మండలం శీర్ష గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గే తిరుపతి కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి ఆదివారం సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కస్తూరి సత్యనారాయణ, సీనియర్‌నాయకులు అశోక్‌గౌడ్, సిద్దాల దేవయ్య, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర కమిటి ఎన్నికలో పాల్గొన్న కుమ్రం భీం జిల్లా గోపాలమిత్రలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ఎస్ కార్మిక విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోపాల మిత్ర నూతన కమిటిని రాష్ట్ర కమిటి గౌరవ అధ్యక్షులు టిఆర్ఎస్‌కెవి రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఏకాభిప్రాయంతో రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కార్యదర్శిగా బందయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం జిల్లా నుండి గోపాల మిత్ర జిల్లా అధ్యక్షుడు డోంగ్రె ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీపెల్లి భాస్కర్,జిల్లా అధికార ప్రతినిధి ఇప్ప శోభన్ బాబులు పాల్గొని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.



# తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య**

నస్పూర్, ప్రభాతవార్త:




నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 21న సిపిఐ ఆధ్వర్యంలో నస్పూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అన్నారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, సొంత స్థలం ఉన్న వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, జిఓ నెంబర్ 76 ప్రకారం సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పరు చుకున్న వారికి తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రిష్ణా కాలనీ అండర్ బ్రిడ్జి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, నస్పూర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్లు నిర్మించా లని, లబ్ధిదారులకు బ్యాంక్ ద్వారా పెన్షన్‌లు చెల్లించా లన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల సహాయ కార్యదర్శి లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిర్యాల రాజేశ్వర్ రావు, కారుకూంరి నాగేష్, శాఖపురం కిరణ్, నాయకులు గునిగంటి నర్సింగ రావు, లచ్చిరెడ్డి, సందీప్, శ్రీకాంత్, శ్రీనివాస్, నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్ల అద్దె కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



లోకేశ్వరం మంలడ కేంద్రంలో ఐకెపి కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డిఆర్డిఎ) ద్వారా ప్రగతి మండల సమైక్య వ్యవసాయ పనిముట్ల అద్దె కేంద్రాన్ని ఆదివారం రోజు ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని ప్రజలు పథకాలను, పనిముట్లు అద్దె కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, సొసైటి చైర్మెన్ సిరిపురం రత్నాకర్‌రావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కపిల్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ బాబు, ఐకెపి ఏపిఎం మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, పభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష ఎటువంటి అవరోధాలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీంధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలోని మూడు డివిజన్ కేంద్రాలు అయిన నిర్మల్, ఖానాపూర్, భైంసాలలో నిర్వహించడం జరిగిందని, పరీక్షకు మొత్తం 700 మందికి గాను 670 మంది హాజరయ్యారని, 30 మంది గైర్హాజరయ్యారని, హాజరు శాతం 95.71 శాతం అని ఆయన తెలిపారు. జిల్లాలలోని భైంసా, నిర్మల్ కేంద్రాలను జిల్లా పరీక్షల సమాయ కమీషనర్ సిద్ద పద్మ సందర్శించి, పరీక్షల ఏర్పాట్లను, పరీక్ష నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్ష పూర్తి వివరాలను ఆమెకు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మునుకుంట్ల సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం మృతురాలి కుమారుడు మునుకుంట్ల మహేందర్ బాల్య స్నేహితులు బాదిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అస్గర్, అలీ, ఎండి, కుత్బుద్దీన్, ఎండి సతీం, హెచ్ సతీష్, సంతోష్, రమేషన, చంద్ర, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కనకాపూర్‌లో వేగంగా పూర్తయిన డ్రైనేజీ పనులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఇటీవల నూతనంగా మండల పరిషత్ నిధుల నుంచి రెండు లక్షల 50 వేల రూపాయలతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సాలయి నరేష్, ఎంపిటిసి తోట ఇంద్ర గంగాధర్, గ్రామ అభివృద్ది కమిటి సభ్యులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కనకాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మురికి నీరు ప్రవహిస్తుండడంతో గమనించి డ్రైనేజీ నిర్మించడం జరిగిందని అన్నారు. పనులు వేగంగా పూర్తయ్యాయని గ్రామస్థులు తొందరగా పనులు పూర్తిచేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి శ్రీనివాస్ కనకాపూర్ గ్రామవాసి మా ఇంటి ముందు నుంచి డ్రైనేజీ వెళ్లి చాలా సంతోషంగా ఉంది, ఎంపిటిసికి ప్రత్యేక ధన్యవాదాలు.

## మానవత్వం చాటుకున్న మోహన్‌రావు పాటిల్

నిర్మల్, పభాతవార్త :



అనాథ వృద్దురాలికి నీడ కొరకు చిన్న ఇంటిని నిర్మించి మానవత్వం చాటుకున్నారు బిజెపి నాయకులు బోస్లే మోహన్‌రావు పాటిల్. వివరాల్లోకి వెళ్తే.. ముధోల్ నియోజకవర్గం పిప్పిరి గ్రామానికి చెందిన గంగవ్వ అనే వృద్ధురాలు అనాథ కాగా తను నివాసం ఉండటానికి చిన్న ఇల్లు కూడా లేకపోవడంతో బిజెపి కార్యకర్తలు మోహన్‌రావు పాటిల్ దగ్గరకు తీసుకువెళ్లారు. అనాథ వృద్దురాలు తన గోడును చెప్పుకోగా స్పందించిన బిజెపి ముధోల్ నియోజకవర్గం నాయకులు మోహన్‌రావు పాటిల్ తన సొంత డబ్బు వెచ్చించి వృద్దురాలికి చిన్న ఇంటిని కట్టించి ఇచ్చారు. ఎటువంటి కష్టం వచ్చినా తనను సంప్రదించాలని, సమాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వృద్ధ మహిళకు ఆయన భరోసానిచ్చారు. ఇంటిని నిర్మించి ఇచ్చిన బోస్లే మోహన్‌రావు పాటిల్‌కు వృద్ధ మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మ ఆలయానికి విరాళం అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, పభాతవార్త :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆలయమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనుల కొరకు దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన నంద రాకేష్ ఐదు వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఉదిగిరి సాయినాథ్, నాగరాజు, కుంట పెద్ద ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## చర్చికి కుర్చీల వితరణ

హాజీపూర్, ప్రభాతవార్త:



మండలంలోని ముల్కల్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీరామ్ మూర్తి-సంధ్య దంపతుల కుమారుడు సాయి మోక్షజ్ఞ రాజు పుట్టిన రోజును పురస్కరించుకొని అదే గ్రామానికి చెందిన రాపా చర్చికి ఆదివారం 20 కుర్చీలు వితరణ చేసి, మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ సామెల్ మాట్లాడుతూ తోటి వారి పై ప్రేమ, దయ, సహాయగుణం కలిగి ఉండటమే దైవత్వం అని కొనియాడారు. అనంతరం శ్రీరామ్ మూర్తి-సంధ్య దంపతులను పలువురు అభినందించారు.

## కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

హాజీపూర్, ప్రభాతవార్త:



మండలంలోని పాత గుడిపేట్ గోదావరి తీరాన శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వరస్వామి సహిత గంగాదేవి శిలా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం సహాయ,సహకారాలు అందిస్తామని ఆలయ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. అనంతరం నంనూర్-గుడిపేట్ ఎంపిటిసి ఒడ్డె బాలరాజ్ ఐదు వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కొక్కిరాల సురేఖ, ఒడ్డె బాలరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాలిథీన్ నివారణ అందరి బాధ్యత

**- మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

నిర్మల్, పభాతవార్త :



పర్యావరణానికి హానికలిగించే పాలిథీన్ నివారణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్‌లో డాక్టర్ వీరబ్రహ్మం పర్యావరణ హితమైన కవర్ల తయారీ కేంద్రాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ ప్రారంభించారు. పర్యావరణ హితమైన కవర్లు వాడాలని సూచించారు. ఈ కవర్లు త్వరగా భూమిలో కరిఇపోయి, కలిసిపోయే గుణం ఉంటుందని తెలిపారు. షాపింగ్ మాల్స్, మార్కెట్ ప్రాంతాల్లో పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండే కవర్లను వాడాలని తెలిపారు. మున్సిపల్ చైర్మెన్‌ని యాజమాన్యం పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అరిగెల సంపత్ కుమార్, కౌన్సిలర్ కొండ సబిత, శ్రీధర్, మాజీ కౌన్సిలర్ పతికె శ్రీనివాస్, మున్సిపల్ పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

### ఐదో రోజుకు చేరిన హమాలీల
# నిరవదిక దీక్షలు

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

### కొనసాగుతున్న అయ్యప్ప
# భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం డా॥అవ్వారి శ్రీనివాస ప్రసాద్ తన తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ అవ్వారి బాలయ్య జ్ఞాపకార్థం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, డా॥సుమన్ కల్యాన్, డా॥కాటం రాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, స్రామాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 37వ రోజు అమృతం వెంకటేశం–లక్ష్మీల దంపతుల కుమారుడు అమృతం మహేష్–మమతల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశంచారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంచుకోవాలి

*కొండమల్లేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన అలవరుచుకోవాలని గురుస్వామి ఇచట్టెడిప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీచంద్రమౌళీశ్వరదేవాలయంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి వేశారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులు అయ్యప్ప స్వామిని భక్తి శ్రద్ధలతో కొలిచి అయ్యప్పస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. ప్రతి ఒక్కరూ న్యాయం, ధర్మం పాటించాలని,భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి స్వామి, అశోక్ స్వామి, గోవర్ధన్ రెడ్డి స్వామి,తదితరు స్వాములు ఉన్నారు.

## యువతకు విద్య, ఉపాధి కల్పించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిరంతరం నిరుద్యోగ యువతీ యువకులు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సంఘం డివైఎఫ్ఐ అని, అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అందరికీ విద్య, ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పరిశ్రమలు స్థాపించేటప్పుడు స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి తరువాత స్థానికేతరులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని లేని పక్షంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ ఉపాధ్యక్షుడు దేశబోయిన నర్సింహా, మండల అధ్యక్షుడు పంది నరేష్, నాయకులు ఆరూరి పవన్, చందు, ప్రణీత్ పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసి సిబ్బంది

*కొండమల్లేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి ఆర్‌టిసి బస్‌స్టేషన్‌లో ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును తిరిగి వారికి అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు ఆర్టీసి సిబ్బంది. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్లకు చెందిన మహిళ రమావత్ మంగి కొండమల్లేపల్లి ఆర్టీసి బస్ స్టేషన్ కూల్‌డ్రింక్ షాపు ముందు పిల్లర్‌పై బ్యాగ్‌పెట్టి షాపు యజమాని ఫోన్ తీసుకుని తమ బంధువులకు ఫోన్‌లో మాట్లాడి తిరిగిఫోన్ షాపు యజమనికి ఇచ్చి తొందరలో తనబ్యాగ్ మరిచిపోయి మాచర్ల బస్సు ఎక్కివెళ్లిపోయింది. దీంతో షాపు యజమాని ఆ బ్యాగును చూసి ఆర్‌టిసి సిబ్బందికి తెలపడంతో ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ సైదులు ఆబ్యాగును బద్రపరి చారు.షాపు యజమాని ఫోన్‌నుండి మంగి ఫోన్‌చేసిన నెంబర్‌కు కాల్ చేసి విషయం తెలపడంతో, ఆ విషయం అతను మంగికి తెలిపారు.వెంటనే బాధిత మహిళ కొండమల్లేపల్లికి వచ్చి అధికారులకు తెలపడంతో అక్కడే ఉన్న ఆర్టీసి అసిస్టెంట్‌మేనేజర్ సైదులు,సిబ్బంది బ్యాగులో ఉన్న ఆధారాల ప్రకారం బాదిత మహిళ మంగికి బ్యాగును అప్పగించారు.కాగా బ్యాగులో 2లక్షలకుపైగా విలువ చేసే బంగారం,వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు.నిజాయితీతో తన బ్యాగు అందించిన ఆర్టీసి సబ్బంది,కూల్‌డ్రింక్ షాపు యజమానికి మంగి కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కంట్రోలర్ సత్యనారాయణ, జబ్బు యాదయ్య, ఊలే నరేష్,నర్సింహా, శివ తదితరులు ఉన్నారు.

## గాంధిజీ పాఠశాలలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

*చండూరుటౌన్,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటిలో గల గాంధిజీ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఆదివారంఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బ్రహ్మశ్రీ సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పడిపూజాకార్యక్రమంలో కోడి గిరిబాబుస్వామి,దోటి వెంకన్న స్వామి,అనంత చంద్రశేఖర్, సరికొండ వెంకన్న,పన్నాల లింగయ్య యాదవ్ గురుస్వామి,కట్ట అంజయ్య, బొమ్మరగొని వెంకటేశం,నల్ల శ్రీకాంత్,మాదగోని శ్రీనివాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చండూరులో జనసేన
# నాయకుల సమావేశం

*చండూరుటౌన్,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



జనసేన పార్టీ చండూరు మండల కేంద్రంలో ముఖ్యనాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కోఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి విచ్చేసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సంర్భంగా స్థానిక మండల సమస్యలను అడిగి తెలుసుకన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులకరం చంద్రకాంత్, పిట్టల వేణు, కరింగు శేఖర్,బొమ్మకంటి ప్రసాద్,చిలకరాజు శివ, సిరసవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శబరికొండపై మార్మోగిన అయ్యప్ప మహా పడిపూజ

**- పలువురు ప్రముఖులు హాజరు**

*చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల కృష్ణా రిజర్వాయర్ సమీపంలో గత 20 సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన శబరికొండ అయ య్యప ్పస్వామి దేవాలయ ఆవరణలో 16వ మండల మహాపడిపూజ కార్యక్రమం వేలాది మంది భక్తుల నడుమ 18 మెట్ల పడిపూజ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా అయ య్యప్ప భక్తులుకన్నుల పండు వగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 4 గంటలకు గణపతిహోమం , 9 గంటలకు గణపతిపూజ, అనం తరం సుబ్రహ్మణ్యస్వామి పూజ, 10 గంటలకు మహాలక్ష్మిదేవి కుంకుమార్చన, అనంతరం అయ య్యప్పస్వామి వారికి అభిషేకం, తదనంతరం అష్టాదశ దేవతల కలశస్థాపన, సహస్రనామార్చన, స్వామివారికి నైవేద్య కార్యక్రమాలతో ఈ మహాపడి పూజ కార్య క్రమంను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు గ్రామంలో ర థో త్సవం, స్వామివారి ఊరేగింపు కార్యక్ర మంను భక్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిఏటా నిర్వహించే మండల మహాపడి పూజ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది అయ్యప్ప భక్తులు హాజరై భక్తి శ్రద్ధల తో పూజా కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, టిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కంకణాల వెంకటరెడ్డి మహాపడి పూజకు హాజరై స్వామివారికి అభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం,దైవచింత న కలిగి ఉండాలని, 41 రోజులు అయ య్యప్పస్వాములు దీక్షలో పాల్గొనడం హిందు సంస్కృతి సాంప్రదాయాలకు వే లాది మంది భక్తులు అయ య్యప్ప మాలధారణ చేసి శబరికి వెళ్లి దైవాన్ని దర్శించుకోవడం, ఎంతో నిబద్ధత కలిగిఉం డి, మాలధారణ ధరించడం సాధ్యం కాదని పేర్కొనా న్నరు. ప్రతి ఒక్కరు భక్తిభావంతో హరిహర క్షేత్రానికి వెళ్లి దైవ దర్శనం చేసుకొని క్షేమంగా తిరిగి రావాలన్నారు.శబరి కొండకు వచ్చిన అయ్యప్పస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో అఖిల భారత అయ య్యప్పసేవా సమితి రాష్ట్ర కమిటి సభ్యు లు ఫణిగిరి గోవర్ధన గురుస్వామి, అ క్రమ్ యాదవ్‌గురుస్వామి, ప్రేమానందం గురుస్వామి, గురుస్వాములు మట్ట యాదయ్య గురుస్వామి, జగతయ్యగురుస్వామి, జగనాచారి గురుస్వామి, జగదీష్ గురుస్వామి, ప్రవీణ్‌గురుస్వామి, వెంకటేశ్వరస్వామి గుడి చైర్మన్ మల్లోజు జగనాచారి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ కాశగోని యాదయ్య, సర్పం చ్ కొండూరు శ్రీదేవి, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ వీరితో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్,ప్రభాతవార్త:** సేవా దృక్పథంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఆదివారం నగరంలోని ఖాన్‌పురలో సిటిజన్ ఆస్పత్రి సౌజన్యంతో అబూబాకర్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ శివారు కాలనీలతో పాటు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉచిత వైద్య సేవలను, అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో సిటిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్-రే, రక్త పరీక్షలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. పలువురు దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్థులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండారి కుమార్, డాక్టర్ నవనీత్



కుమార్, డాక్టర్ షాహిద్, డా.శ్రవణ్, డా.మౌనిక, డా.సోబియా ఖలీం, నిర్వాహకులు అబూబాకర్ సిద్ధిఖి, మెండి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని మార్కండేయకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అగస్త్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. గోదావరిఖనిలో పుట్టి పెరిగి ఉస్మానియాలో ఎండి జనరల్ ఫిసిజియన్‌గా చేసి గోదావరిఖనిలో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ కొట్టె రవిని ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్, ముఖ్య నాయకులు బక్కి కిషన్, కడమండ శ్రీహరి, నాంతాబాద్ కిరణ్ జీ, సుభాష్, సురేష్, సంజయ్, సందీప్, పాషా తదితరులున్నారు.

# జర్నలిస్టుల మహాసభలను విజయవంతం చేయండి

**- నేడు గోదావరిఖనిలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహాసభలు**

**- హాజరు కానున్న మంత్రి కొప్పుల ఈశ్వర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143, (ఐజెయు) కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహాసభలలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజె నాయకులు కోరారు. నేడు సోమవారం నాడు గోదావరిఖని ఎన్టీపీసీలోని టివి గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని మధునయ్య, తగరం శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రవీందర్ రెడ్డి, నాయకులు విలాసాగరపు శ్రీనివాస్, మొగురం రాంశంకర్, సీనియర్ జర్నలిస్ట్ అల్లెంకి లచ్చయ్య తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, రాష్ట్ర టియుడబ్ల్యూజె అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్జీ 1 జిఎం కల్వల




నారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొంటారు. ఈ మహాసభలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా చర్చిస్తారని, వీటితోపాటు జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, మెడికల్ హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ప్రధానంగా ఇండ్ల స్థలాలు, డబుల్, త్రిబుల్ బెడ్ రూం గదుల ఇండ్ల నిర్మాణం లాంటి సౌకర్యాలపై చర్చ జరిపి పలు తీర్మాణాలు చేసి రాష్ట్ర యూనియన్ నాయకత్వానికి పంపిస్తారని వారు వివరించారు. ఈ మహాసభలకు ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కోడిగుడ్ల ధర పెరిగింది, విద్యార్థులకు అందించడం ఎలా

**- మధ్యాహ్న భోజన వంట కార్మికుల గోడు పట్టించుకోవాలి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నిత్యం మద్యాహ్న భోజనం అందించే విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలంగాణ మద్యాహ్న భోజన వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అందించే పౌష్టికాహార విషయంలో కోడిగుడ్ల రేటు పెరిగిందని, ప్రభుత్వం ఒక్కో కోడిగుడ్డుకు ఇచ్చే అయిదు రూపాయలు సరిపోవడం లేదని ప్రస్తుతం మార్కెట్‌లో ఒక్కో గుడ్డు ఖరీదు ఏడు రూపాయలు ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు గుడ్డు అందించే విషయంలో కష్టంగా ఉన్నదని ఆవేదన చెందుతున్నారు. గుడ్డు రేటు అయిదు రూపాయల అయ్యేంత వరకు విద్యార్థులకు అందించామని, ఇప్పుడు అందించలేమని, ఎందుకంటే జూన్ నుండి ఇప్పటి వరకు మేము విద్యార్థులకు అందించిన కోడిగుడ్ల బిల్లులు ప్రభుత్వం ఇప్పటి వరకు మంజూరు చేయలేదని నిర్వాహకులు అంటున్నారు. మా సమస్యలతో బాటు ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగలరని గత వారం రోజుల కిందట జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గారికి వినతి పత్రం అందజేసినట్లు వంట కార్మికుల సంఘ మండల ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల స్వరూప అంటున్నారు. ఇన్ని బాధలు భరించి తాము వంట చేస్తున్నప్పటికి కొంత మంది ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు మహిళా సంఘాలు వచ్చి వంట చేయాలని అంటున్నారని స్వరూప బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు అందించాలని చిగురుమామిడి మండల వంట కార్మికులు కోరుతున్నారు.



# వలస కుటుంబాల కన్నీళ్లు

**మొదటి పేజీ తరువాయి...**



గల్ఫ్ కార్మిక నాయకులు మంద బీంరెడ్డి, గుగ్గిల్ల రవిగౌడ్, అబ్దుల్‌సాజిద్, సయిండ్ల రాజిరెడ్డి, బండి వేణు, కల్లెడ వినయ్, శ్యామ్, వొల్లాల లింబాద్రి ఈ సమావేశంలో ప్రసంగించారు. గల్ఫ్ మృతుల కుటుంబాలు తమ భాదలను చెప్పుకున్నారు. ఖతార్ దేశం ఫిఫా ప్రపంచ ఫుట్‌బాల్ కప్ నిర్వహణకు ఎంపికైన 2010 నుండి గడిచిన 12 ఏళ్లలో ఫుట్‌బాల్ స్టేడియంలు, సంబంధిత నిర్మాణాలు, ఇతర పనులు చేసే కార్మికులు వివిధ కారణాలతో మృతిచెందారు. గత పన్నెండు ఏళ్లలో ఖతార్‌లో దాదాపు 100 మంది తెలంగాణ వలస కార్మికులు మరణించినట్లు ఒక అంచనా. మరణానికి కారణం ఏదైనా, ఖతార్‌లో తమ ప్రాణాలను త్యాగం చేసిన అందరు వలస కార్మికుల కుటుంబాలకు ఫిఫా కమిటీ, ఖతార్ ప్రభుత్వం పరిహారం చెల్లించాలని వక్తలు కోరారు.

**ఫిఫా పేరుతో కూలీలతో క్రీడేతర పనులు చేయించుకున్నారు..:** ఫిఫా పేరుతో ఖతార్‌లో క్రీడేతర మౌలిక వసతుల నిర్మాణం జరిగింది. కాబట్టి మృతుల అందరికీ పరిహారం ఇవ్వాలని, వలస కూలీల చెమటతో, రక్తంతో ఖతార్ పునర్నిర్మాణం అయ్యింది. ప్రపంచంలో అత్యంత ఆకర్షణీయమైన క్రీడగా ఫుట్ బాల్ పేరుపొందింది. ఫిఫా పోటీల కోసం స్టేడియాలు, హోటళ్ల నిర్మాణం, రవాణా, టెలికమ్యూనికేషన్ సౌకర్యాల కల్పన, భద్రత కోసం ఖతార్ భారీగా డబ్బును వ్యయం చేసింది. ప్రపంచ కప్ ఫుట్‌బాల్ కోసం ఖతార్ వెచ్చించిన నిధుల్లో చాలా భాగం క్రీడేతర మౌలిక వసతుల నిర్మాణానికి తోడ్పడ్డాయి. ఖతార్ జాతీయ విజన్-2030లో భాగంగా మెట్రోరైల్వే, సరికొత్త నగరం, నూతన అంతర్జాతీయ విమానాశ్రయం, రేవు, వేల కిలోమీటర్ల కొత్త రహదారులు, 100కు పైగా హోటళ్లు నిర్మించారు. టికెట్ అమ్మకాలు, అంతర్జాతీయ టెలివిజన్ ప్రసార హక్కులు, కార్పోరేట్ ప్రయోజనాల ద్వారా లభించే 470 కోట్ల డాలర్ల ఆదాయాన్ని ఫిఫా తన జేబులో వేసుకుంటుంది. నిర్వహణ ఖర్చులు పోనూ ఫిఫా నికరంగా 300 కోట్ల డాలర్ల లాభం ఆర్జిస్తోంది. 2010 నుంచి ఈ స్టేడియాలు నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవరనే ప్రశ్నకు జవాబు లేదు. ఫుట్‌బాల్ పోటీల కోసం మౌలిక వసతులను నిర్మిస్తూ 2010-2020 మధ్య ఖతార్‌లో 6500 మంది వలస కూలీల మరణించారని గార్డియన్ పత్రిక వెల్లడించింది. వారంతా భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకకు చెందినవారే. దీనిపై మానవ హక్కుల సంఘాలు నిరసన తెలుపుతున్నాయి. ఖతార్ ఫుట్‌బాల్ క్రీడా వేడుకలు కార్మికుల బతుకులతో బంతాట ఆడుకున్నాయి. పరిహారం కోసం తాము చేసే న్యాయపోరాటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ఇవ్వాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం డాక్టర్లు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తుతం కరీంనగర్‌లో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో ఉందన్నారు. కరీంనగర్‌తో పాటు చుట్టూ ఉన్న నాలుగు జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సేవలు మరువలేనివని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల సైతం వచ్చే ఏడాది నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు పేదవారికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రోగుల చేత దేవుడిగా కొలవబడుతున్న వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వైద్యం అంటే కరీంనగర్ గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, కార్పోరేటర్లు సరిళ్ల ప్రసాద్, మేచినేని వనజ అశోక్‌రావు, మెండి శ్రీలత చంద్రశేఖర్, ఆసుపత్రి నిర్వాహకులు అభిలాష్ రెడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

